నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
ఆదివారం | ఏప్రిల్ 06, 2025 | www.navatelangana.com



సన్న బియ్యం పంపిణీ దేశానికే ఆదర్శం

- చరిత్రలో చిరస్థాయిగా నిలిచే పథకం
- ఆర్థిక ఇబ్బందులు ఉన్న సంక్షేమానికి పెద్దపీట
- అటవీ పర్యావరణ దేవాదాయ శాఖామంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ-కాశిబుగ్గ

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడం దేశానికే ఆదర్శమని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖామంత్రి కొండ సురేఖ అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో మంత్రి కొండా సురేఖ శనివారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈసందర్భంగా 27వ డివిజన్ లోని రేషన్ దుకాణాలలో లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈసందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ నిరుపేదలకు కడుపు నింపాలనే ఉద్దేశంతో ప్రారంభించిన సన్న బియ్యం కార్యక్రమం ఎంతో విజయవంతమైందని, లబ్ధిదారులు ఈపథకాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు. గతంలో దొడ్డు బియ్యం ఇవ్వడం వల్ల దళారీ వ్యవస్థ ఏర్పడి రేషన్ బియ్యాన్ని ఇతర ప్రాంతాలకు అమ్ముకొని సొమ్ము చేసుకునే వారన్నారు. నేడు సన్న బియ్యం పంపిణీ చేయడం వల్ల అక్రమ దందాకు అడ్డుకట్ట పడిందన్నారు. సన్న బియ్యం పంపిణీ చరిత్రలో నిలిచిపోయే పథకమన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజా ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల మదిలో చిరస్థాయిగా నిలుస్తుందన్నారు. రాబోయే రోజులలో మరిన్ని సంక్షేమ పథకాలతో అప్పుల రాష్ట్రాన్ని అభివృద్ధి రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు తీవ్ర స్థాయిలో కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ సత్య శారద, మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే, కార్పొరేటర్లు, ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

జోరుగా సాగిన రాజ్యాంగ పరిరక్షణ యాత్ర

- పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు, జిల్లా అధ్యక్షురాలు స్వర్ణ

నవతెలంగాణ-పర్వతగిరి



రాజ్యాంగ పరిరక్షణలో భాగంగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలనే ఉద్దేశంతో అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పరిరక్షించు కోవాలంటూ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆధ్వర్యంలో శనివారం పర్వతగిరి మండల పరిధిలోని అన్నారం షరీఫ్ గ్రామం నుండి నిర్వహించిన రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి అన్నారం షరీఫ్ గ్రామం నుంచి వయా దూప తండా, పెద్ద తండా, మోత్య తండా, రావూరు గ్రామం వరకు సుమారు 6 కిలో మీటర్లు మేర రాజ్యాంగ పరిరక్షణ యాత్ర నిర్వహించారు. తొలుత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి రాజ్యాంగ పరిరక్షణ యాత్రను ఎమ్మెల్యే నాగరాజు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడారు. బిజేపి అంబేద్కర్‌ను అవమానిస్తూ, రాజ్యాంగాన్ని కించపరిచేలా బీజేపీ-ఆర్ఎస్ఎస్‌లు ఏవిధంగా వ్యవహరిస్తున్నాయో ప్రజలకు తెలియజేస్తామన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈకార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈకార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్‌రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్, వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కుందూరు వెంకటరెడ్డి, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు మాసాని సువార్త, యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడుగు వినయ్ కుమార్, వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు, మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పత్తి ఉత్పత్తి, నాణ్యత ప్రమాణాలపై సెమినార్

నవతెలంగాణ-కాశిబుగ్గ



కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆస్ట్రేలియా కాటన్ షిప్పర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో శుక్రవారం ముంబై లోని సీసీఐ ప్రధాన కార్యాలయంలో పత్తి ఉత్పత్తి, నాణ్యత ప్రమాణాలపై సెమినార్ నిర్వహించారు. ఈసదస్సుకు వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు, తెలంగాణ కాటన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి కక్కిరాల రమేష్, తదితరులు హాజరయ్యారు. ఈసందర్భంగా అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి మాట్లాడుతూ సెమినార్‌లో ఆస్ట్రేలియాలో పత్తి సాగు ఉత్పత్తి నాణ్యత ప్రమాణాలు పాటించే విషయాలపై అవగాహన కల్పిస్తూ ఆస్ట్రేలియా దేశంలో 50 లక్షల బెళ్ళ పత్తి 15వందల మంది రైతులతో పెద్ద కమతాలలో పత్తి సాగు చేస్తూ ఉత్పత్తి చేయబడుతుందని, ఆస్ట్రేలియా దేశం మొత్తంలో పత్తి పరిశోధన శాలలో ఉత్పత్తి చేసిన ఒకే రకమైన సీడ్‌ను రైతులకు అందజేయడం వల్ల పత్తి గింజ పరిమాణము తక్కువగా ఉండి దూది 42 శాతం నుండి 44% శాతం లభిస్తుందన్నారు. దీనివలన ఒక ఎకరా విస్తీర్ణంలో పత్తి 25 నుండి 30 క్వింటాళ్ల పంట ఉత్పత్తి లభిస్తుందని తెలియజేశారు. కాని మన దేశంలో చిన్న కమతాలతో పత్తి సాగు చేస్తూ దేశవ్యాప్తంగా 65 లక్షల మంది రైతులు మూడు కోట్ల 25 లక్షల బెళ్ల పంట ఉత్పత్తి చేస్తున్నారని అంటే ఒక ఎకరాకు 5 నుండి 8 క్వింటాళ్ల పత్తి మాత్రమే ఉత్పత్తి జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 22 లక్షల మంది రైతులు 45 లక్షల ఎకరాలలో పత్తి సాగు చేస్తూ 50 లక్షల బెళ్ళ పత్తి మాత్రమే ఉత్పత్తి చేస్తున్నట్లు తెలిపారు. భారతదేశంలో పత్తి పంట ఉత్పత్తి పెంపుదల చేయుటకు ఆస్ట్రేలియాలో అవలంభిస్తున్న నేల వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సాంకేతికతతో ఉత్పత్తి చేసిన ఒకే రకం పత్తి సీడ్ ను రైతులకు సప్లై చేసి పత్తి దిగుబడులను పెంచడానికి చర్యలు, కనీసం పత్తి పంట ఎక్కువగా సాగు చేస్తున్న గుజరాత్, మహారాష్ట్ర తెలంగాణ రాష్ట్రాలలో అవలంభించినట్లయితే పత్తి దిగుబడి పెరిగి రైతులకు లాభాదాయకంగా ఉంటుందని సెమినార్‌లో తన అభిప్రాయాన్ని వెల్లడించినట్లు రవీందర్‌రెడ్డి తెలిపారు. ఈసెమినార్‌లో ఆస్ట్రేలియన్ డెలిగేట్స్ క్లిఫ్ వైట్ ఆస్ట్రేలియన్ కాటన్ అసోసియేషన్ చైర్మన్ జుల్స్ విల్స్ సీఈవో ధరేల ఇకం కమెడిటీస్, జోయల్ తోహేరల్, ఓలం అగ్రి, జాన్ సౌత్ వెల్, ఇమాన్యుయల్ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు అతుల్ ఎస్.గణత్ర, వినయ్ కొటక్, శ్యామ్ మకారియా, తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని వడ్లకొండలో రంగనాయకుల స్వామి గుట్ట ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన శ్రీసీతారామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణం కోసం తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి, వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, వడ్లకొండకు చెందిన డెక్క. హరీష- రవిచందర్ దంపతులు తమవంతుగా విరాళం రూ.30,006ను నగదు రూపకంగా శనివారం ఆలయ కమిటీ నిర్వాహకులకు అందజేశారు.

డబ్బులు కాజేసిన నిందితుడు అరెస్ట్

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట బ్యాంకు నుంచి రూ.3 లక్షలు డబ్బులు డ్రా చేసుకుని వస్తున్న వృద్దురాలు వద్ద డబ్బు పరారైన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య నిందితుని వివరాలు వెల్లడించారు. 2 వతేదీన వర్ధన్నపేటకు చెందిన నందనం బారతమ్మ తన పెన్షన్‌కు సంబంధించిన డబ్బులు వర్ధన్నపేట ఎస్‌బీఐ బ్యాంకులో డ్రా చేసుకుని ఆటో కోసం ఎదురు చూస్తున్న తరుణంలో వర్ధన్న పేట మండలం కడారి గూడెం కు చెందిన బత్తిని విజయ్ కుమార్ ఆమె దగ్గర ఉన్న డబ్బులు కాజేయాలనే అలోచనతో అమెను ద్విచక్రవాహనం మీద ఇంటి వద్ద డ్రాప్ చేస్తానని నమ్మించాడు. వద్ధురాలు ఇంటి సమీపంలో బైక్ అపమన్నా అపకుండా వెళుతుండడంతో ఆమె కేకలు వేసింది. వృదురాలిని దింపి వెంటనే డబ్బు బ్యాగు తో నిందితుడు పరారయ్యాడు. బ్యాగులో మూడు లక్షలతో పాటు బ్యాంకు పాస్ బుక్, మొబైల్ ఫోన్ గల బ్యాగును ఎత్తుకెళ్లాడు. బాదితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు మండలంలోని కట్ర్యాల బస్ స్టాప్ వద్ద అరెస్ట్ చేసి అతని వద్ద రూ.3 లక్షలు స్వాధీనం చేసుకుని కోర్టుకు తరలించారు. దర్యాప్తులో వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్ పర్యవేక్షణలో ఏసీపీ నర్సయ్య, ఆధ్వర్యంలో నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరించిన సీఐ శ్రీనివాస్, ఎస్సై చందర్ ,రాజు, సిబ్బందిని వరంగల్ సిపి అభినందించారు.

మామునూర్ ఏయిర్‌పోర్ట్ భూసేకరణలో ప్రతిష్టంభన

- రైతుల డిమాండ్‌తో అధికారుల పరేషాన్..
- మూలుగుతున్న నిధులు
- కేంద్రం, రాష్ట్రాల మధ్య సమన్వయం అవసరం..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి:

వరంగల్ మామునూర్ విమానాశ్రయం పునరుద్ధరించడానికి 253 ఎకరాలను యుద్ధప్రాతిపదికన సేకరించాల్సి వుండగా, ఈప్రక్రియలో ప్రతిష్టంభన నెలకొంది. మామునూరు ఏయిర్‌పోర్ట్ 1984లో పూర్తిస్థాయిలో మూతపడగా, 41 ఏండ్ల అనంతరం మళ్లీ పునరుద్దరణకు అడుగులు ముందుకు పడడం ఉమ్మడి వరంగల్ వాసుల ఆశలను చిగురింపచేశాయి. ఈవిమానాశ్రయం పునరుద్దరణకు రాష్ట్ర ప్రభుత్వం, హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఏయిర్‌పోర్ట్ లిమిటెడ్ (హెచ్ఐఏఎల్)తో చర్చించి 150 కిలోమీటర్ల పరిధిలో మరో ఏయిర్‌పోర్ట్ నడుపవద్దన్న నిబంధనను తొలగించారు. దీంతో మామునూరు ఏయిర్‌పోర్ట్ పునరుద్ధరణకు సుగమమయ్యింది. మామునూర్ విమానాశ్రయం పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం రూ.205 కోట్లను విడుదల చేస్తూ ఉత్తర్వులను సైతం జారీ చేసింది. వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలంలోని గాడిపల్లి, నక్కలపల్లి గ్రామాలకు సంబంధించి 253 ఎకరాల భూమిని సేకరించాల్సి వుంది. ఇప్పటికే రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించడం పూర్తయింది. గాడిపల్లి రెవెన్యూ గ్రామం పరిధిలోనే 197 ఎకరాలను, నక్కలపల్లి గ్రామం నుండి 56 ఎకరాలను సేకరించడానికి సర్వే నిర్వహించారు. ఈరెండు గ్రామాలకు చెందిన 300 మంది రైతులు తమ భూములను ఇవ్వడానికి నష్టపరిహారం ముందే తేల్చాలని డిమాండ్ చేస్తున్నారు. ఇదిలావుంటే మామునూర్ విమానాశ్రయం పునరుద్దరణకు వున్న అడ్డంకులను వెంటనే తొలగించాలని, భూసేకరణ వెంటనే పూర్తి చేయాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, సీఎం రేవంత్‌రెడ్డికి బహిరంగలేఖ రాయడం చర్చనీయాంశంగా మారింది.



● రైతుల డిమాండ్‌తో అధికారుల పరేషాన్

గాడిపల్లి, నక్కలపల్లి గ్రామ రైతులు ఎకరానికి రూ.2కోట్లు నష్టపరిహారం డిమాండ్ చేస్తున్నారు. తొలుత భూమికి భూమి కావాలని డిమాండ్ చేసిన విషయం విధితమే. భూమికి భూమి ఇవ్వడం సాధ్యం కాదని అధికారులు తేల్చేశాక మళ్లీ బహిరంగ మార్కెట్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారుల అంచనాల ప్రకారం ఎకరాకు రూ.2 కోట్లను రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఖిలా వరంగల్ మండలంలో ఈరెండు గ్రామాల్లో రికార్డుల ప్రకారం వ్యవసాయ భూమి 1 ఎకరాకు రూ.6 లక్షల విలువ వుంది. దీంతో రైతులు భూముల నష్టపరిహారానికి సంబంధించి ముందే తేల్చాలని పేచీ పెట్టారు. దీంతో మామునూర్ విమానాశ్రయం పనులు నేటికీ మొదలు కాలేదు. ఇప్పటికే వరంగల్ ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, ఖిలా వరంగల్ తహసీల్దార్ నాగేశ్వర్‌రావులు అధికారికంగా సర్వే పూర్తి చేసి రైతులతో నష్టపరిహారంపై చర్చించారు. తుది దశలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదతో చర్చలు జరిపి తుది నిర్ణయం తీసుకోవాల్సి వుంది.

● నాటి వైభవం వచ్చేనా..?

నిజాం పాలనలో 1932లో ఏర్పడ్డ ఈమామునూర్ ఏయిర్‌పోర్ట్‌కు నాడు 1,900 ఎకరాల భూమి వుండేది. 1952-1984 వరకు మామునూర్ నుండి 40 ఏయిర్ క్రాఫ్ట్‌లను నడిపించారు. అనంతరం వ్యవసాయ శాఖ ధాన్యం నిల్వకు ఏయిర్‌పోర్ట్‌ను వినియోగించుకుంది. అనంతరం హైదరాబాద్, తిరుపతికి పలు విమానాలను నడిపారు. 1984 నుండి పూర్తిస్థాయిలో విమానాశ్రయాన్ని బంద్ పెట్టారు. రెండో ప్రపంచ యుద్ధంలో ఈ విమానాశ్రయాన్ని బ్రిటిష్ ప్రభుత్వం వినియోగించుకుంది. 1962లో భారత సైన్యం ఇండో-చైనా యుద్ధంలోనూ ఈవిమానాశ్రయాన్ని వినియోగించుకోవడం గమనార్హం. ఇంత ఘనమైన చరిత్ర వున్న మామునూరు విమానాశ్రయం 1984 నుండి పూర్తిస్థాయిలో మూతపడింది.

● కేంద్ర, రాష్ట్రాల మధ్య సమన్వయం అవసరం..

వరంగల్ మామునూర్ విమానాశ్రయం పునరుద్దరణలో కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ముందుకు నడవాల్సి వుంది. తాజాగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డికి తెలంగాణ విమానాశ్రయాల పునరుద్దరణపై బహిరంగ లేఖ రాయడం చర్చనీయాంశంగా మారింది. మామునూరు విమానాశ్రయానికి మొదటి దశకు 27.7 ఎకరాల భూమిని వెంటనే సమకూర్చాలని పేర్కొన్నారు. రెండో దశలో 233.6 ఎకరాలను సేకరించి విమానాశ్రయం పూర్తిస్థాయిలో వినియోగంలోకి రావడానికి వున్న అడ్డంకులను తొలగించాలని మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొనడం గమనార్హం. భూ సేకరణలో వున్న అడ్డంకులను తొలగించి రైతులకు నష్టపరిహారం విషయాన్ని త్వరితగతిన నిర్ణయించి ముందుకు వెళితేనే ఇప్పటికే కేటాయించిన రూ.205 కోట్లను వినియోగించుకోవడానికి అవకాశముంది. ఈవిషయంలో రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అడుగులు ముందుకు వేయాల్సి వుంది. రైతులను ఒప్పించడానికి తీసుకోవాల్సిన చర్యలపై రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రాంగం దృష్టిని కేంద్రీకరించి భూసేకరణకు సంబంధించిన నష్టపరిహారం విషయాన్ని కొలిక్కి తీసుకువస్తే త్వరితగతిన పనులు ప్రారంభమయ్యే అవకాశముంది.

యువతకు స్ఫూర్తి డాక్టర్ బాబుజగ్జీవన్‌రామ్



- రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖామంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ-వరంగల్

దేశ మాజీ ఉప ప్రధాని, దివంగత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్‌ను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలని రాష్ట్ర దేవాదాయ, అటవీ పర్యావరణ శాఖామంత్రి కొండ సురేఖ అన్నారు. జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వరంగల్ నగరంలోని ఎల్‌బీ కళాశాల జయ సేన మెమోరియల్ ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 118వ జయంతి ఉత్సవాలకు మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథి గా హాజరై మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలతో కలసి ఆమహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అంటరాని వారికి తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. అందరూ సమానంగా ఉండాలని, అంటరానితనమన్నదే ఉండకూడదని, అంటరానితనం నిర్మూలనకు కృషి చేసిన మహనీయులని తెలిపారు. వ్యవసాయ, రక్షణ శాఖామంత్రిగా, ఉప ప్రధానిగా ఎన్నో మార్పులను తీసుకొచ్చారని, ప్రత్యేకించి వ్యవసాయంలో హరిత విప్లవానికి కృషి చేశారని కొనియాడారు. రాజ్యాంగానికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ ఇద్దరు రెండు కండ్లు అని మంత్రి కొనియాడారు. కాగా ఈరోజు దేశంలో ఎగుమతులు ఉన్నత స్థాయిలో ఉన్నాయంటే దానికి కారణం జగ్జీవన్ రామ్ అన్నారు. జగ్జీవన్ రామ్ కూతురు మీరాకుమార్ లోక్‌సభ స్పీకర్‌గా తెలంగాణ బిల్లును పాస్ చేయడంలో కీలక పాత్ర పోషించనట్లు మంత్రి గుర్తు చేశారు. నూతనంగా నిర్మించే జిల్లా కలెక్టరేట్ వద్ద డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ డాక్టర్ బాబు జగజీవన్ రామ్, జ్యోతిబాపూలే విగ్రహాలు ఏర్పాటు చేయాలని, వరంగల్ నగరంలో అంబేద్కర్ భవన్ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని దళిత నాయకులు మంత్రిని కోరగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు సూచించారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ నవ భారతనిర్మాణంలో నాలుగు దశాబ్దాలు అవిరాళ కృషి చేసిన మహోన్నతుడు బాబూజీ అని కొనియాడారు. ఎంపీగా, కేంద్ర మంత్రిగా, దేశ ఉప ప్రధానిగా దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ సామాజిక సమానత్వం, అస్పృశ్యత నిర్మూలన కోసం బాబు జగ్జీవన్‌రాం చేసిన అవిశ్రాంత పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు. జీవిత మంతా దేశ సేవకు అంకితం చేసి నిరూపమాన సేవలు అందించారని కొనియాడారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, జడ్పీ సీఈవో రామ్‌రెడ్డి, డీఆర్ డీవోపీడీ కౌసల్యాదేవి, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి భాగ్య లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



గొప్ప ఆలోచనకు అక్షర రూపం 'ప్రయాణం'

- పుస్తకావిష్కరణ సభలో పలువురు వక్తలు

నవతెలంగాణ-నర్సంపేట

గొప్ప ఆలోచనకు అక్షర రూపం 'ప్రయాణం' అనే పుస్తకం ప్రతిబింబిస్తుందని ప్రముఖ డాక్టర్ పి.జగదీశ్వర్ అన్నారు. విజ్ డమ్ హైస్కూల్ లో సోషల్ థింకర్స్ ఆధ్వర్యంలో ప్రముఖ కవులు, రచయితలు కాసుల రవికుమార్, మల్లవరపు ప్రభాకరరావు, డాక్టర్ నూకతోటి రవికుమార్, మేడిపల్లి అజయ్ లు సంయుక్తంగా రచించిన 'ప్రయాణం' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ జగదీశ్వర్ మాట్లాడుతూ 'ప్రయాణం' పుస్తక రచన ఇది ఒక వినూత్నమైన ప్రయోగమని, తెలుగు సాహిత్యంలో నిలిచిపోయే పుస్తకం అవుతుందన్నారు. ఒంగోలులోని జానుడి లిటరరీ సెంటర్ నుండి, నర్సంపేటలోని లీడ్ గ్రంథాలయం వరకు నిర్వహించబడిన సాహిత్య యాత్రలో తమకు ఎదురైన అనుభవాలను, వారు కలుసుకున్న వ్యక్తులను, వారు చూసిన ప్రదేశాలను, ముఖ్యంగా పాకాల, రామప్ప ప్రాంతాలు, లీడ్ గ్రంథాలయం నిర్వహణ, భవిష్యత్తు కార్యక్రమాల గురించి నలుగురు సృజన కారులు వారి ఎంచుకున్న కోణాల్లో సజించిన అద్భుతమైన పుస్తకం 'ప్రయాణం' అని పలువురు వక్తలు ప్రశంసించారు. ఇలాంటి రచనలతో ప్రజలను ఆలోచింపజేయాలని సూచించారు. పుస్తక రచయిత కాసుల రవికుమార్ మాట్లాడుతూ చదువుల కోసం, పుస్తకాల కోసం, సాహిత్యం కోసం కొనసాగించిన ఈ యాత్ర తమకు ఎన్నో విలువైన జ్ఞాపకాలను మిగిల్చిందన్నారు. జ్ఞానం కోసం తమ 'ప్రయాణం' ముందు ముందు కొత్త దారుల్లో కొనసాగుతుందన్నారు. ప్రయాణం పుస్తకాన్ని విశ్లేషకురాలు విపంచి తనదైన శైలిలో చక్కగా సమీక్షించారు. ఈకార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రెడ్డప్ప, విజ్‌డమ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జావేద్, నర్సంపేట సోషల్ థింకర్స్ పెండెం భాస్కర్, రఘుపతి, పాషా, కొప్ర రమేష్, నరసింహ, కరుణాకర్, శివ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సారెస్పీ కెనాల్‌లో గల్లంతైన వ్యక్తి మృతి

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన మునుకుంట్ల సదయ్య (55)నాలుగు రోజుల క్రితం ఎస్సారెస్పీ కెనాల్‌లో గల్లంతయ్యారు. ఇల్లంద రామోజీ కుమ్మరిగూడెం మధ్య ఉన్న ఎస్సారెస్పీ కెనాల్‌లో ప్రమాదవశాత్తు పడిన వ్యక్తి రాయపర్తి మండలం మైలారం రిజర్వాయర్ చెరువులో తేలినట్లు పోలీసులు తెలిపారు. మృతుడికి ముగ్గురు ఆడపిల్లలు భార్య ఉన్నారు. మైలారం చెరువులో మృతదేహం లభ్యమైనట్లు వర్ధన్నపేట ఎస్సై చందర్ తెలిపారు.

అకాల వర్షం కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలి : బీఆర్ఎస్

నవతెలంగాణ-నెక్కొండ



నెక్కొండ మండలంలో గత రెండు రోజులుగా కురిసిన అకాల వర్షానికి మండల వ్యాప్తంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు మెట్రోలో మార్కెట్ యార్డులో వర్షానికి తడిసిన మొక్కజొన్నలను వారు పరిశీలించి రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తడిసిన మొక్కజొన్నలను గిట్టుబాటు ధర కల్పించి బోనస్ ఇచ్చి ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని, స్థానిక ఎమ్మెల్యే త్వరగా స్పందించి నెక్కొండ మండల వ్యాప్తంగా అధికారులతో సర్వే చేయించి నష్టపోయిన రైతుల వివరాలు సేకరించి నష్టపోయినా ప్రతి రైతును ఆదుకోవాలన్నారు. లేనిపక్షంలో భారత రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో రైతుల తరుపున పెద్ద ఎత్తున నిరసనలు చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య సొసైటీ చైర్మన్ మారం రాము, మాజీ ఎంపీపీ జాటోత్ రమేష్, మండల నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివకుమార్, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు కొణిజేటి భిక్షపతి, బొల్లెబోయిన వీరస్వామి, మాజీ సర్పంచ్ మాదాసు అనంతలక్ష్మి రవి, దాసరి శ్రీనివాస్, ఈదునూరి యాకయ్య, కారింగుల సురేష్ గౌడ్, పాడిశెట్టి సత్యం, గరికపాటి కృష్ణారావు, గరికపాటి శ్రీనివాస్, పట్టణ యూత్ అధ్యక్షులు బొడ్డుపల్లి రాజు, డోలి రవి, మాతంగి రాజు, గుంటుక నర్సయ్య, ఈదునూరి శ్రీనాథ్, రేగుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సారెస్పీ కాలువ స్థలంపై అక్రమ నిర్మాణం..!

- ఇరిగేషన్ ఇంజనీర్ అధికారుల పట్టింపు కరువు
- అనుమతిలేని కట్టడాలపై మున్సిపల్ అధికారుల ఉధాసీనతా..

నవతెలంగాణ-నర్సంపేట

నర్సంపేట-వరంగల్ ప్రధాన రహదారి పక్కన ఎస్సారెస్పీ కాలువ స్థలాన్ని ఆక్రమించి ఎలాంటి అనుమతులు లేకుండానే యధేచ్ఛగా నిర్మాణం చేపడుతున్నారు. ఇటీవల నర్సంపేట మున్సిపాలిటీలో విలీనమైన రాములునాయక్ తండా పరిధిలోని ఈఅనుమతిలేని నిర్మాణం పట్ల మున్సిపాలిటీ అధికారులు ఉధాసీనతాగా వ్యవహరిస్తున్నారు. ఎస్సారెస్పీ కాలువ ఆక్రమించి నిర్మాణం చేస్తున్న సాగునీటి పారుదల ఇంజనీర్ అధికారులకు పట్టింపు లేకుండా పోయిందనే విమర్శలు వెలువడుతున్నాయి. డీబీఎం 40/1 పరిధిలోని 1ఎల్ పిల్ల కాల్వ స్థలం 14 మీటర్‌లతో ఉండాల్సి ఉంది. బిట్స్ కళాశాల నుంచి ఈ కాలువ ఆక్రమితకు గురై మూసుకపోయింది. ఈ ఉప కాలువ స్థలాలు ఎక్కడికక్కడా ఆక్రమితకు గురవుతుండగా ప్రధాన కాలువల నుంచి నీటిని విడుదల చేసినా ఆయకట్టుకు సాగు నీరందని పరిస్థితి నెలకొన్నది. ఎస్సారెస్పీ కాలువలకు దాదాపు ఐదేండ్లగా నిరవధికంగా నీటి విడుదల చేస్తున్న తమ పంట పొలాలకు ఏనాడు అందిన ధాఖలాలు లేవని రైతులు వాపోతున్నారు. ఈకాలువ పరిధిలో 2,361 ఎకరాల ఆయకట్టు ఈపిల్ల కాలువ కింద స్థిరీకరించబడిందని అధికారులు రికార్డులు పేర్కొన్నారు. నర్సంపేట-వరంగల్ ప్రధాన రహదారి పక్కనే ఉండబడిన



ఈ కాలువ కొంత కాలంగా నిరుపయోగంగా మారింది. దీని స్థలాల విలువ మాత్రం లక్షల్లో పలుకుతుండడంతో కొందరు కన్నేసి అందికాడికి ఆక్రమించుకుంటూ ఈ అక్రమ నిర్మాణాలు చేస్తున్నట్లు కనిపిస్తుంది. కొన్నాళ్లుగా ఎస్సారెస్పీ కాలువ స్థలాన్ని ఆక్రమించి బెల్ట్ షాపు నిర్వహిస్తున్నారు. అధికారులు పట్టించుకోకపోవడంతో తన సొంత స్థలంలోకి కలుపుకొని ప్రస్తుతం ఏకంగా పిల్లర్‌లతో పక్క నిర్మాణం చేపడుతున్నట్లు కనిపిస్తుంది. రెండేండ్ల క్రితం దీని పక్కనే ప్రముఖ వృత్తిలో కొనసాగుతున్న వ్యక్తి ఆక్రమించి ఫంక్షన్ హాల్ నిర్మాణం చేపడు తుండడంపై నాడు 'నవతెంగాణ' దినపత్రిక వెలుగులోకి తీసుకొచ్చింది విధితమే. అప్పటి ఇరిగేషన్, పంచాయతీ అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాన్ని తొలగించి నిలివేశారు. శాశ్వత చర్యలు చేపట్టకపోవడంతో తిరిగి కాలువ స్థలంపై అక్రమ నిర్మాణాలు మొదలయ్యాయి. నిత్యం ఇదే ప్రధాన రహదారి నుంచే రాకపోకలు సాగిస్తున్న సాగునీటి శాఖ ఇంజనీర్ అధికారులు కాలువలు కబ్జాకు గురవుతున్నా పట్టింపు లేకపోవడం ఎంతవరకు సమంజసమని రైతులు ప్రశ్నిస్తున్నారు. మరో వైపు మున్సిపాలిటీలోని టౌన్ ప్లానింగ్ అధికారులు ఇక అనుమతి లేని నిర్మాణాలను నియంత్రించే చర్యలు చేపట్టిన పాపానపోలేదు. ప్రధాన రహదారి పక్కనే అనేక అక్రమ, అనుమతి లేని కట్టడాలను నియంత్రించడంలో చేతిలెత్తేసినట్లే వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. సామాన్యుడు తాను ఉండేందుకు ఇళ్ల నిర్మాణం చేస్తే మాత్రం వారిపై ప్రతాపం 'మాములుగా' ఉండదని పలువురు ఎద్దేవా జేస్తున్నారు. పలుకుబడిన వ్యక్తులు మాత్రం నిబంధనలు భేఖాతర్ చేస్తూ తీసుకున్న అనుమతికి విరుద్ధంగా సెట్ బ్యాక్ లేకుండా రోడ్లను ఆక్రమించి నిర్మాణం చేసినా చర్యలు చేపట్టని పరిస్థితి. ఇప్పటికైనా ఈరెండు శాఖ అధికారులు స్పందించి ప్రధాన రహదారి పక్కన ఉన్న ఎస్సారెస్పీ కాలువను సర్వే చేసి ఆక్రమణలను అరికట్టే చర్యలు చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

నిర్మాణానికి అనుమతి లేదు
చర్యలు తీసుకుంటాం
-వీరస్వామి, పట్టణ ప్రణాళికాధికారి, మున్సిపాలిటీ, నర్సంపేట

రాములునాయక్ తండా విలీన గ్రామ పరిధిలోని ఎలాంటి నిర్మాణ అనుమతికై ధరఖాస్తు రాలేదు. నిర్మాణ ప్రదేశాన్ని సందర్శించి నిలుపుదల చేస్తాం, ఎస్సారెస్పీ కాలువ స్థలానికి సంబంధించిన ఆధారాలు ఉన్నట్లయితే అనుమతి ఇవ్వడం కుదురదు. నాలా, నోఅబ్జన్ సర్టిఫికెట్ ఉంటేనే అనుమతి జారీ చేయడానికి అవకాశం ఉంటుంది. ఇట్టి నిర్మాణంపై నిబంధనల ప్రకారం తగు చర్యలు తీసుకుంటాం.

బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగించాలి

- యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు తాటికాయల కుమార్

నవతెలంగాణ-కాశిబుగ్గ

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగించాలని టీఎస్ యూటీఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు తాటికాయల కుమార్ పిలుపునిచ్చారు. శనివారం బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకల సందర్భంగా దేశాయిపేట రోడ్డు లోని జగ్జీవన్ రామ్ విగ్రహానికి యూటీఎఫ్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు తాటికాయల కుమార్ మాట్లాడుతూ గాంధీయవాదిగా భారత స్వాతంత్ర పోరాటంలో తనదైన ముద్ర వేసుకున్న జగ్జీవన్ రామ్ సుదీర్ఘకాలం క్యాబినేట్ మంత్రిగా పనిచేసిన అనుభవంతో భారతదేశ వ్యవసాయ ఆధునీకరణకు కృషి చేశారని అన్నారు. గ్రామీణ కార్మిక ఉద్యమ నిర్మాత, అంటరానితనంపై, సమసమాజ స్థాపనకు పోరాడిన గొప్ప సంఘసంస్కర్త జగ్జీవన్ రావు అన్నారు. ఈకార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుజన్ ప్రసాదరావు జిల్లా ఉపాధ్యక్షుడు మేకిరి దామోదర్ జిల్లా కార్యదర్శి కందగట్ల రమేష్, నామోజు శ్రీనివాస్, ఆడిట్ కమిటీ జిల్లా కన్వీనర్ గుండు కరుణాకర్, సభ్యులు పోశాల కుమారస్వామి, హరిప్రసాద్, మల్సూర్, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
హనుమకొండ
ఆదివారం ఏప్రిల్ 6, 2025 www.navatelangana.com

మహనీయుడు డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్

దేశానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం

-హనుమకొండలో జగ్జీవన్ రామ్ విగ్రహ ఏర్పాటుకు కృషి

-వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

నవతెలంగాణ-నయీంనగర్

మహనీయుడు, దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు.హనుమకొండ అంబేద్కర్ భవన్‌లో శనివారం స్వాతంత్ర్య సమరయోధులు, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి ఉత్సవాన్ని హనుమకొండ జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కెఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, కేఆర్ నాగరాజు, కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడారు. దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ చరిత్రను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ అంకేశ్వరపు రాంచందర్‌రావు, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు పుట్ట రవి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్‌ఖాన్, కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివద్ధి శాఖ అధికారి శ్రీలత, ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కొంగర జగన్ మోహన్, వివిధ సంఘాల నాయకులు మంద కుమార్, బొట్ల భిక్షపతి, చుంచు రాజేందర్, మాజీ కార్పొరేటర్ బోడ డిన్న, గద్దల సుకుమార్, కొమ్ముల బాబు, కూనమల్ల రజిత, నమిండ్ల రవీందర్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండ చౌరస్తా : జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రాం 118వ జయంతి సందర్భంగా ఎమ్మెల్యేలు నాయిని, కేఆర్ నాగరాజు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య పాటు వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్ బాబు జగ్జీవన్ రాం చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎర్రబెల్లి వరద రాజేశ్వర్‌రావు, మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ మామిండ్ల రాజు, నేషనల్ డాక్టర్ పులి అనిల్‌కుమార్, రహీమున్నీసా బేగం, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురేందర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వీరమల్ల రంజిత్ రెడ్డి, డాక్టర్ శ్రవణ్ కుమార్, ఎం. విజయ్ కుమార్, బండారి జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో...

అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన గొప్ప వ్యక్తి సంఘసంస్కర్త స్వాతంత్ర సమరయోధుడు భారత దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ అని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు.కాకతీయ యూనివర్సిటీలోని ఎస్‌డిఎల్‌సి దగ్గర ఉన్న జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ ప్రధాన కార్యదర్శి బిరెడ్డి జశ్వంత్ ,అఖిల్ కన్నా సందీప్, రాజ్ కుమార్, సంపత్ రాజ్, రాకేష్ సాయి,తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ కమిషనరేట్‌లో...

బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీ సన్ ప్రీత్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరై బాబు జగ్జీవన్ రామ్ పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.నివాళులు అర్పించిన వారిలో డీసీపీలు షేక్,సలీమా, అంకిత్ కుమార్, అదనపు డీసీపీ రవి కుమార్ తో పాటు ఏసీపీ, ఇన్స్ స్పెక్టర్లు, ఆర్.ఐలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయంలో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. హనుమకొండ జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కోఆర్డినేటర్ బిన్నీ లక్ష్మణ్, జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు కందుల సజన్ కాంత్, రాజేశ్ , కావ్య, గ్రంథ పాఠకులు పాల్గొన్నారు.

సుబేదారి : హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్, అధ్యాపకులు డాక్టర్ గిరిప్రసాద్, హరికుమార్, బోధ నేతర సిబ్బంది రవీందర్, రాజేందర్, రాధాకష్ణ, సేవియా, శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

పరకాల : జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు పరకాలలో ఘనంగా నిర్వహించారు. పలు దళిత సామాజిక వర్గంతో పాటు కాంగ్రెస్ పార్టీలు వేరువేరుగాని వేయించిన కార్యక్రమాల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ అధ్యక్షతన జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు జరిగాయి. కార్యక్రమంలో పరకాల పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంద నాగరాజు,కార్యదర్శి పబ్బ శ్రీనివాస్, సమన్వయం కమిటీ సభ్యులు చందుపట్ల రాఘవరెడ్డి, దుబాసి వెంకటస్వామి, బొచ్చు చెందర్, చిన్నల గొనాద్,మడికొండ సంపత్ కుమార్,మడికొండ శ్రీనివాస్,నల్లెళ్ల అనిల్,దుప్పటి సంబశివుడు బండారి కృష్ణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదా సిశ్రీధర్ సతీష్,నాని, మంద శామ్ బొచ్చు కోమల రాఘవ వీనియ్ రమేష్ రాజేష్ రాహుల్ కుమార్ పాల్గొన్నారు.

అవుట్ డోర్ ఫోటోగ్రాఫర్ ఆధ్వర్యంలో...

పట్టణంలోని అమరధామంలో అవుట్ డోర్ ఫోటోగ్రాఫర్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కృష్ణ బాపిరెడ్డి సంతోష్ సతీష్ రాంబాబు గోపికష్ణ ,రవి నాయకులు పాల్గొన్నారు

ఎన్జీవోస్ కాలనీ : సమాజానికి సేవ చేసిన ప్రఖ్యాత స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయ పోరాట యోధుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతిని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్ లో సెమినార్ హాల్స్ కాంప్లెక్స్‌లోని బోస్ హాల్‌లో శనివారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు హాజరై బాబూజీ సేవలను స్మరించుకున్నారు. తొలుత బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పుష్పార్చనతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం ఎన్.ఐ.టి. వరంగల్ ఇన్‌ఛార్జ్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్. వి. ఉమామహేశ్ మాట్లాడారు.

కాజీపేట చౌరస్తాలో మాదిగ మహాజనుల వేదిక ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాదిగ మహాజనుల వేదిక కన్వీనర్ గబ్బెట శ్రీనివాస్‌మాదిగ, కార్యక్రమం లోబొల్లె కుమార్, ఆరూరి సాంబయ్య, కుమ్మరి కోటి లింగం, గొర్రె గోపాల్, బొక్క సామి, రాజు,సందేళ్ల విజయ్ పాల్గొన్నారు .

దామెర : మండలంలోని పులుకుర్తి గ్రామంలోని బస్టాండ్ సెంటర్లో బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలను ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల మురళి మాదిగ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరై మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం సామాజిక సమానత్వం కోసం అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరుగని సమరం చేసిన యోధుడు బాబు జగ్జీవన్ రామ్ అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గోవిందు సంధ్య అశోక్, ఈదునూరి సంజీవరావు మాదిగ, ముంద్రాతి కిరణ్, పాముల రమేష్, తదితర నాయకులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శాయంపేట : దళిత బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన గొప్ప సంఘసంస్కర్త బాబూ జగ్జీవన్ రామ్ అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి పురస్కరించుకొని జగ్జీవన్ రామ్ చిత్రపటానికి బుచ్చిరెడ్డి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో నాయకులు మారెపల్లి రవీందర్ చిందం రవి బాసాని మార్కండేయ దుబాసి కష్ణమూర్తి కట్టయ్య, కుమారస్వామి పాల్గొన్నారు.

ఆత్మకూరు : బాబు జగ్జీవన్ రామ్ నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు అర్షం స్వామి అన్నారు. శనివారం మండలంలోని నీరుకుళ్ళ గ్రామంలో స్వామి ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అర్షం బలరాం, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నద్దునూరి రఘు, పిఎ సిఎస్ డైరెక్టర్ పిట్టల సూరయ్య, పొనుగోడు సత్యం, విశ్వకర్మ జిల్లా ప్రధాన కార్యదర్శి, పిట్టల రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

ధర్మసాగర్ : హరిత విప్లవాన్ని విజయవంతం చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని ఎమ్మార్పీఎస్ జాతీయ పొలిటి బ్యూరో సభ్యులు బోడ్డు దయాకర్ మాదిగ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఎస్సీ కమిటీ హాల్ సమీపంలోని బాబు జగ్జీవన్‌రామ్ 118 వ జయంతి ఉత్సవాలను ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ పి నాయకులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి

నవతెలంగాణ నక్కలగుట్ట



బడుగు బలహీన వర్గాల ఆదర్శమూర్తి బాబు జగ్జీవన్ రామ్ అని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కొనియాడారు. శనివారం హన్మకొండ బాల సముద్రంలోని జిల్లా కార్యాలయంలో జగ్జీవన్‌రాం జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొప్పుల ఈశ్వర్ హాజరై బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాబుజీగా ప్రఖ్యాతిగాంచిన జగ్జీవన్‌రామ్ అంటరాని వారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. 50ఏండ్ల పాటు నిరంతరాయంగా పార్లమెంటు సభ్యుడిగా ఈ దేశానికి ఎన్నో సేవలందించారు. ఈ సందర్భంగా మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ మాజీ చైర్మన్ సుధీర్ బాబు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వినర్ తాళ్లపెల్లి జనార్ధన్ గౌడ్, నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, మాజీ కార్పొరేటర్ ఇంతల యాదగిరి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం



ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ పాదయాత్ర

నవతెలంగాణ-నయీంనగర్

రాజ్యంగ పరిరక్షణలో భాగంగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలనే ఉద్దేశంతో, అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలంటూ హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 51,57,59వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులూ కార్యకర్తలతో 57వ డివిజన్ గోకుల్ జంక్షన్ నుండి ప్రారంభమై 51వ డివిజన్ శాంతినగర్ హౌసింగ్ బోర్డు వరకు జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ పాదయాత్ర కొన సాగించారు.ఈ సందర్భంగా నాయిని మాట్లాడుతూ అంబేద్కర్‌ను అవమానిస్తూ, రాజ్యాంగాన్ని కించపరిచేలా బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు వ్యవహరిస్తున్నా యని మండిపడ్డారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగ దొక్కాలని చూస్తుందని విమర్శించారు. అంబేద్కర్ ఆశయాలను, సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, డివిజన్ అద్యక్షులు బంక సతీష్ యాదవ్, కొండా నాగరాజు, పురెల్ల రవికిరణ్, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ మామిండ్ల రాజు, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు బంక సంపత్‌యాదవ్, నాయిని లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం

నవతెలంగాణ-హన్మకొండ చౌరస్తా

కాంగ్రెస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హన్మకొండ అంబేద్కర్ రాజు, హనుమకొండ ఆర్‌డిఓ, ఎమ్మార్వో, కాంగ్రెస్ కార్యకర్తలు శనివారం పెద్దమ్మగడ్డ 4వ డివిజన్‌లోని ఇనుముల రాజ్‌కుమార్ ఇంటిని సందర్శించి కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇస్తున్న సన్న బియ్యంతో భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. సన్నబియ పథకంలో, ఏ రాష్ట్రంలోని లేని విధంగా కేవలం సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకంతో మన రాష్ట్రంలో సన్నబియ్యం పేదవాడి బతుకుల్లో వెలుగును నింపాయని అన్నారు.

ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

31వ డివిజన్‌లో అభివద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-నక్కలగుట్ట



వరంగల్ పశ్చిమ నియోజకవర్గం హన్మకొండ 31వ డివిజన్ వాసవి కాలనీ, దుర్గాదేవి కాలనీ, ప్రశాంత్ కాలనీలో శనివారం రూ.1కోటి20లక్షలతో సిసి రోడ్డు, డ్రైనేజీలకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి శంకుస్థాపన శిలాఫలకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వమని అన్నారు. డివిజన్‌లోని ప్రతి వార్డులో రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైన్ నిర్మాణం చేపడుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మామిండ్ల రాజు, మాజీ కార్పొరేటర్ వేల్పుల మోహన్ రావు, డివిజన్ అధ్యక్షుడు అంకేశ్వరపు సురేందర్, మాడిశెట్టి రాజేందర్, రాజేశ్వరరావు తదితర కాలని వాసులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై సీపీఐ(ఎం) పోరాటాలు

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఎం చుక్కయ్య

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



ప్రజా సమస్యలపై సిద్ధం కావాలని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఎం చుక్కయ్య పిలుపునిచ్చారు. శనివారం కాజీపేట మండల పార్టీ విస్తృత స్థాయి సమావేశం మండల కమిటీ సభ్యులు తొట్టె మల్లేశం అధ్యక్షతన దర్గా, కనకదుర్గ ఫంక్షన్ హాల్లో శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎం చుక్కయ్య హాజరై మాట్లాడారు. ప్రభుత్వాలు మారినా, ప్రజల జీవన ప్రమాణాలు మారడం లేదని, ఎన్నికల్లో అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన పార్టీలు గద్దెనెక్కాక హామీలు మర్చిపోయి ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని అన్నారు. పేద ప్రజలను పట్టించుకోకుండా ప్రజాసమస్యలను గాలికి వదిలేసి ప్రతిపక్షం, అధికారపక్షం ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ కాలం గడుపుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా ఏ ఒక్క హామీని పూర్తిగా అమలు చేయలేదని విమర్శించారు. ప్రజా సమస్యలను అధ్యయనం చేసి ఆ సమస్యల పరిష్కారం కోసం ఆందోళన పోరాటాలకు సిద్ధమవుతున్నట్టు తెలిపారు.ఈ నెల 7 నుంచి 15వరకుకాజీపేట మండలంలోని అన్ని వార్డులలో, గ్రామాలలో సమస్యలపై ఇంటింటి సర్వేలు నిర్వహించి అన్ని రకాల ప్రజా సమస్యలను వెలికి తీసి, ప్రభుత్వంపై పోరాటం చేసేందుకు కాజీపేట మండలంలో పార్టీ నాయకులను సంసిద్ధం చేసేందుకు ఈ సమావేశం నిర్వహించినట్టు తెలిపారు. రాంపూర్ డంపింగ్ యార్డ్ సమస్యపై, కాజీపేట బ్రిడ్జి,దర్గా రైల్వే బ్రిడ్జిలను తక్షణమే పూర్తి చేసేలా దీర్ఘకాలిక పోరాటానికి సన్నద్ధం కావాలని కోరారు. మండలంలోని ప్రజానికం తమ ప్రాంతంలోని సమస్యలను అధ్యయన బృందాలకు తెలియజేసి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు రాగుల రమేష్, బొట్ల చక్రపాణి, నాయకులు ఉప్పునపెల్లి నాగేశ్వరరావు, కాజీపేట మండల కార్యదర్శి ఓరుగంటి సాంబయ్య, మండల కమిటీ సభ్యులు జంపాల రమేష్, సంటి రవి, కారు ఉపేందర్, రామంచసారంగపాణి, పోతరబోయిన సర్వయ్య గద్దల బద్రి, ఎండీ షర్ఫుద్దీన్, ఆరూరి గణేష్, రాజమౌళి, తదితరులు పాల్గొన్నారు.

72వ మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనే బృందం పర్యటన

నవతెలంగాణ-నక్కలగుట్ట



ప్రపంచ సుందరీమణుల పోటీలు ఇండియాలోని తెలంగాణ స్టేట్ 72వ మిస్ వరల్డ్ పోటీలు-2025ను మే నెలలో తెలంగాణ రాష్ట్రం హోస్ట్ చేస్తుంది. శనివారం హనుమకొండలోని హరిత కాకతీయ హోటల్‌లో రాష్ట్ర పర్యాటక శాఖ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఇతర అధికారులతో సమావేశ మయ్యారు. మిస్‌వరల్డ్ పోటీలో పాల్గొనే సుందరీమణులు వరంగల్ పర్యటనలో 30మంది గల బృందం సందర్శించి కాళోజీ కళాక్షేత్రం వద్ద చేయాల్సిన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఇతర అంశాల చర్చించారు. కాళోజీ కళాక్షేత్రం, రామప్ప టెంపుల్‌ను సందర్శించేటప్పుడు, ప్రోగ్రాం ఏ విధంగా ఉండాలి, ఎలా రిసీవ్ చేసుకోవాలనే మిగతా అన్ని డిపార్ట్మెంట్స్ కోఆర్డినేట్ చేయాల్సిందిగాకలెక్టర్ ప్రావిణ్య కోరారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ,విశ్రాంత ప్రొఫెసర్ పాండురంగరావు, హనుమకొండ ఏసీపీ దేవేందర్‌రెడ్డి, జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కారుణ్య హై స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-సుబేదారి



కారుణ్య హై స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించామని ప్రిన్సిపాల్ అనిల్ తెలిపారు. హనమకొండ హంటర్ రోడ్‌లోని కారుణ్య హై స్కూల్‌లో 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు వార్షికోత్సవ వేడుకలు ప్రిన్సిపాల్ అనిల్ నేతృత్వంలో, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహకారంతో ఈ కార్యక్రమం వైభవంగా జరిగాయి. విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. అంతకు ముందు 10వ తరగతి విద్యార్థులకు ఘనంగా ఫేర్‌వెల్ వేడుక నిర్వహించారు. విద్యార్థులు జూనియర్లు గీతాలు, నృత్యాలు, సందేశాలతో సీనియర్లను సన్మానించారు. కారుణ్య హై స్కూల్‌లో 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు వార్షికోత్సవ కార్యక్రమాలు ఆనందంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకల్లో విద్యార్థులు పాటలు, నాటికలు, డ్యాన్సులు చేస్తూ తమ ప్రతిభను చూపించారు. ప్రత్యేకంగా చేసిన నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనిల్ నేతృత్వంలో, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహకారంతో విజయవంతంగా నిర్వహించినట్టు ప్రిన్సిపాల్ తెలిపారు.

ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతున్న వ్యక్తి అరెస్టు

రూ.42వేల నగదు, సెల్‌ఫోన్ స్వాధీనం

ఆత్మకూరు సీఐ ఆర్ సంతోష్

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆన్‌లైన్‌లో క్రికెట్ బెట్టింగ్ ఆడుతున్న వ్యక్తిని ఆదివారం ఆత్మకూరు మండ పరిధిలో టాస్కోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. సీఐ సంతోష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన ముక్కల రాజు (32) ఇతను నల్గొండకు చెందిన మర్రి సుధీర్ కుమార్, మర్రి సురేష్ సహకారంతో ఆన్‌లైన్ డాఫాబెట్ అనే గేమింగ్ వెబ్సైట్ (గోల్డేన్ 365 ఢీన్ పత్రా) ద్వారా ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ పాల్పడుతున్నారనే విశ్వాసనీయ సమాచారంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు శనివారం

మండలంలోని పెద్దాపూర్‌కు చెందిన ముక్కల రాజును అరెస్టు చేశారు. నిందితుడి నుండి రూ.42వేల నగదు, 1చరవాణి స్వాధీనం చేసుకుని ఆత్మకూరు పోలీస్‌స్టేషన్‌కు అప్పగించారు. బెట్టింగ్ పాల్పడుతున్న నిందితునిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సీఐ తెలిపారు.



మెపా హనుమకొండ జిల్లా కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా కమిటీని శనివారం మెపా రాష్ట్ర నాయకుడు పులి ప్రభాకర్ ముదిరాజ్ అధ్యక్షతన హనుమకొండలో నిర్వహించిన సమావేశంలో కమిటీ అధ్యక్ష కార్యదర్శులతో పాటు కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ వివిధ సామాజిక కార్యక్రమాలతో మెపా రాష్ట్రవ్యాప్తంగా దూసుకెళతుందని పులి దేవేందర్‌ముదిరాజ్ అన్నారు. ముదిరాజ్ కుల బంధువులందరికీ పరస్పర సహకారమే పరమావధిగా మెపా ముందుకు వెళ్తుందని అన్నారు. పార్టీలకు సంఘాలకు అతీతంగా ప్రతి ఒక్క ముదిరాజ్ బిడ్డ మెపా లో సభ్యులేనని ఈ సందర్భంగా దేవేందర్ పేర్కొన్నారు. అనంతరం పులి ప్రభాకర్ ముదిరాజ్, బైరి సోమయ్య ముదిరాజ్ మాట్లాడారు.హనుమకొండ జిల్లా మెపా నూతన అధ్యక్షులుగా పులి రాజేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి అమ్మ శ్యామ్ సుందర్, గౌరవ అధ్యక్షులుపులి సదానందం, ఉపాధ్యక్షులుసిద్ధ సుమన్, గోనెలా విజేందర్, మట్టెపల్లి సాంబయ్య, కార్యదర్శిలు వాసు శ్రీను, రోకుల సందీప్, కేశబోయిన కోటేశ్వరరావు, కోశాధికారి మట్టేపల్లి రణధీర్, కార్యవర్గ సభ్యులును ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ బాధ్యులకు పులి దేవేందర్ నియామక పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు, రాష్ట్ర కార్యదర్శిలు సింగారపు రామకృష్ణ, నీరటి రాజు, బోనాల రమేష్, బరిగేల భాస్కర్, వరంగల్ జిల్లా అధ్యక్షులు తాళ్ల రవీందర్,రాష్ట్ర ఉపాధ్యక్షులు పులి ప్రభాకర్, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బైరి సోమయ్య, ఈరబోయిన వినోద్, బోడ రంజిత్, పులి మహేష్, సంతోష్ కుమార్, భాను ప్రకాష్, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర విద్యా విధాన రూపకల్పనలో

క్షేత్రస్థాయి సిబ్బంది అభిప్రాయాలను పరిగణించాలి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

రాష్ట్రంలో ఉత్తమ విద్యా వ్యవస్థ కోసం నూతన పాలసీని తీసుకురావాలని సీఎం రేవంత్‌రెడ్డి అభిలాషించడాన్ని బీసీ టీచర్స్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి తుమ్మ తిరుపతి కందగట్ల సురేశ్‌లు ఒక ప్రకటనలో స్వాగతించారు.జీవన ప్రమాణాల పెంపునకు ఉపయోగపడే భాషా పరిజ్ఞానంతో కూడిన వివిధ విషయాల పరిజ్ఞానం పెంపొందించే ఉత్తమ విద్య నూతన పాలసీ ద్వారా భవిష్యత్తులో బడుగు బలహీన వర్గాల పిల్లలకు ఎంతగానో మేలు చేస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వం నూతన విద్యా విధానం రూపొందించే క్రమంలో అన్ని జిల్లా కేంద్రాల్లో క్షేత్రస్థాయిలో పనిచేసే ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలతో, ప్రస్తుతం క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలు, ఎదురవుతున్న సవాళు , ఆందోళనకరమైన రీతిలో వెల్లువెత్తుతున్న సర్వేల రిపోర్టులు, తదితర అంశాల గురించి సమగ్ర చర్చకు అవకాశం ఇచ్చే జిల్లా స్థాయి వర్క్ షాపులను నిర్వహించి అందరి అభిప్రాయాలతో కూడిన సమగ్ర విద్యా విధానం తీసుకురావాలన్నారు.



క్రీస్తు జ్యోతి హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

రెవరెండ్ పాల్సన్ రాజ్ జన్మదినాన్ని పురస్కరించుకొని హనుమకొండలోని కాకాజీ కాలనీ క్రీస్తుజ్యోతి హాస్పిటల్లో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పరీక్షలు, స్కానింగ్లు, గుండె పరీక్షలు నిర్వహించారు. సుమారు 600మంది వరకు ప్రజలు పాల్గొని పలు రకాల పరీక్షలు నిర్వహించుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్. ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ప్రదీప్, డాక్టర్ సత్యం, న్యూరో వైద్యురాలు దివ్య, వైద్యులు బ్యూల, నవీన్, రఘు, హేమ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-దామెర

మండలంలోని ఒగ్లాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ రాసమల్ల జనార్ధన్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా దామెర మండల రెడ్డి సంఘం అధ్యక్షుడు మాజీ గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ కేతిపెల్లి శ్రీధర్‌రెడ్డి దశదినకర్మలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో తదితర నాయకులు పాల్గొన్నారు.



కార్యకర్తల కుటుంబాలకు ఆదుకుంటాం

మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూరు

బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాలా ఆదుకుంటానని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆత్మకూరు మండలం అగ్రంపహాడ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మద్దూరి సాంబయ్య తల్లి మల్లమ్మ ఇటీవలే మృతి చెందారు. విషయం తెలుసుకొని వెంటనే పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మల్లమ్మ కుటుంబ సభ్యులను శనివారం పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆమె మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

3

జయశంకర్

ములుగు - భూపాలపల్లి

ఆదివారం ఏప్రిల్ 06, 2025

రాములోరి కల్యాణానికి ముస్తాబైన రామాలయం

'నవమి' ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు



నవతెలంగాణ-కాళేశ్వరం

కాళేశ్వర ముక్తేశ్వరస్వామి వారి ఆలయం అనుబంద ఆలయం సీతారామ ఆలయాన్ని సీతారాముల కల్యాణానికి ముస్తాబు చేశారు. ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఉత్సవం అనంతరం భోజనాలు నిర్వహించేలా వసతులు ఏర్పాటు చేస్తున్నారు. శనివారం రాత్రి 8గంటలకు స్వామి వారి ఎదురుకోలు సేవ తీసి స్వామి వారి ఎదురు కోలు సేవ తీశారు.ఆలయంలో స్వామి వారి ఉత్సవ విగ్రహాలను గారుడ వాహనంపై పెట్టి గ్రామంలో ఎదురుకోలు (సేవ) తీసారు. ఉదయం ఆలయంలో పాలపారక ఆలయం పర్యవేక్షకులు బుర్రి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేశారు.

ఆర్టీసీ ఆస్తులను పరిరక్షించడమే లక్ష్యం

వరంగల్-2 డిపో మేనేజర్ జ్యోత్స్న

నవతెలంగాణ-తాడ్వాయి



తాడ్వాయి బస్టాండ్ స్థలాన్ని కొందరు వ్యక్తులు కబ్జా చేసు కుంటున్నారనే సమా చారంతో శనివారం ఆర్టీసీ వరంగల్-2 డిపో మేనేజర్ జ్యోత్స్న స్థానిక పోలీసులు, మండల నాయకులతో కలిసి ఆ స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా డిపో మేనేజర్ జ్యోత్స్న మాట్లాడుతూ ఆర్టీసీ ఆస్తులను పరిరక్షించడమే లక్ష్యంగా పని చేస్తామని స్పష్టం చేశారు. ఆర్టీసీ స్థలాలను ఎవరైనా ఆక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. స్థానిక పోలీస్ స్టేషన్లో కూడా ఫిర్యాదు చేస్తున్నట్లు పేర్కొన్నారు.



ఉపాధ్యాయ వత్తిలో 'పాశం సంజీవరెడ్డి' సేవలు ఎనలేనివి

జిల్లా విద్యాధికారి ఎంరాజేందర్

నవతెలంగాణ-మల్హర్‌రావు(మహముత్తారం)

ఉపాధ్యాయ వృత్తిలో పాశం సంజీవరెడ్డి సేవలు ఎనలేనివని భూపాలపల్లి జిల్లా విద్యాధికారి ఎం రాజేందర్ అన్నారు. ఘనపురం మండలం చెల్పూర్ ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల రెండు రోజుల శిక్షణలో భాగంగా పదవీ విరమణ పొందుతున్న మహా ముత్తారం మండల విద్యాధికారి, ములుగుపల్లి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం పాశం సంజీవరెడ్డిని జిల్లా విద్యాధికారి రాజేందర్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ అన్ని వృత్తుల్లో కెల్లా ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని అన్నారు.సుదీర్ఘ కాలం పాటు వివిధ పాఠశాలల్లో అంకితభావంతో పని చేసి ఎందరో మంది విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన ఘనతవారికే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డికి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు.మండల విద్యాధికారిగా జిల్లా స్థాయిలో గుర్తింపు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మానిటరింగ్ అధికారి లక్ష్మన్ ,భూపాల్ పల్లి విద్యాధికారి దేవా నాయక్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అశోక్ ,అన్న పూర్ణ, శైలజ ,రాజు లక్ష్మణ్ బాబు, ప్రకాష్ ,అశోక్, ప్రసాద్ పాల్గొన్నారు.



శివాలయానికి 'ఏలేటి బ్రదర్స్' రూ.3లక్షల విరాళం

నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని నవాబుపేట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయానికి ఏలేటి రామయ్యపల్లి గ్రామానికి చెందిన కీర్తి శేషులు ఏలేటి రాంరెడ్డి జ్ఞాపకర్థం వారి కుమారులు ఏలేటి రాజు-ప్రసన్న, శ్రీనివాస్-జమున దంపతులు శివాలయానికి విరాళంగా రూ.3లక్షల116లు అందజేసి భక్తి భావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా విరాళ దాతలు మాట్లాడుతూ శివాలయం కోసం తండ్రి జ్ఞాపకార్థం తమవంతు సహాయం చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఏలేటి రామయ్యపల్లె గ్రామస్తులు ఆలయ కమిటీ వారిని ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో శివాలయ కమిటీ సభ్యులు ఆలయ కమిటీ అధ్యక్షులు కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి,ఉపాధ్యక్షులు మోతుకూరి నరేష్, బిల్లా సత్యనారాయణరెడ్డి, మందల రాఘవరెడ్డి, కాల్వ సమ్మిరెడ్డి, బొమ్మ శంకర్, కొక్కుల సారంగం, మోతుకూరి రాజు, చెక్క నర్సయ్య, సర్వశరత్, తీగల నాగరాజు, అనగాని రాజయ్య, తిప్పణవేణి రవి, ప్రధాన అర్చకులు రఘునందన్ పాల్గొన్నారు.



చలివేంద్రం ప్రారంభించిన జాకీర్ హుస్సేన్

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

భూపాలపల్లి ఏరియాలోని కేటీకే-5వ గని ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం గని మేనేజర్ జాకీర్ హుస్సేన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో డిహైడ్రేషన్‌కు గురయ్యే ప్రమాదం ఉన్నందున ఉద్యోగుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని చల్లని నీరు, ఓ ఆర్ ఎస్ పంపిణీ కోసం చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సేఫ్టీ ఆఫీసర్ ఆర్ చంద్రశేఖర్, 5బి పానెల్ ఇంచార్జీ పి అభిషేక్, వెల్ఫేర్ ఆఫీసర్ సందీప్ కుమార్, పిట్ సెక్రెటరీస్ దోర్నాల తిరుపతి , చుంచుల గట్టురాజు, ఉద్యోగులు పాల్గొన్నారు.



పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి

అడవులను, పర్యావరణాన్ని , పరిరక్షించుకోవడం మనందరి సమిష్టి బాధ్యత అని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటియుసి కొమరయ్య భవన్లో ప్రముఖ పర్యావరణవేత్త,గ్రీన్ వారియర్, జేవీఎస్ చంద్రశేఖర్‌ను ఏఐటీయూసీ ఆఫీస్ కు ఆహ్వానించి పర్యావరణంపై సమగ్ర చర్చ నిర్వహించారు.ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు సింగరేణియులకు పర్యావరణంపై అవగాహన కల్పించాలని కోరారు. విశ్వవిద్యాలయాలు, డిగ్రీ కళాశాలలు, విద్యార్థులకు విశ్రాంతి ఉద్యోగి వాలంటరీగా సేవలు అందించడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం జేవీఎస్ చంద్రశేఖర్‌ను ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా జేవిఎస్ చంద్రశేఖర్ మాట్లాడుతూ భూతాపం మానవాళి ఎదుర్కొంటున్న సమస్యల్లో ఒకటని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి



డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో ఎస్సి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మతో కలిసి పాల్గొని జగజ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిట్ట చివరి పేద కుటుంబం వరకు సంక్షేమ పథకాలు చేరేవిధంగా అధికారులు పని చేసినప్పుడే మహనీయుల ఆశయాలను సాధించిన వారమవుతామని తెలిపారు. విద్యనభ్యసించడం వల్ల ప్రజల జీవితాలలో స్పష్టమైన మార్పు వస్తుందనడానికి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవితం నిదర్శనమని అన్నారు. నేటితరం యువతకు జగ్జీవన్ రామ్ ఆదర్శమని, యువత ఆయన బాటలో పయనించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం చేసిన కృషి ఎనలేనిదని తెలిపారు. ఆయన ఆశయాలను నేటి తరానికి అందించాల్సిన బాధ్యత మనందరిదని అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్ష్మి, ఎస్సి అభివద్ధి అధికారి సునీత, డిఆర్డీఓ నరేష్, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, డీఈఓ రాజేందర్, డిఎస్పీ సంపత్ రావు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల చంద్రమౌళి, వివిధ కులసంఘాల నాయకులు, సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్ : మండల కేంద్రంలోని సామాజిక ఆసుపత్రి ఆవరణలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జాగ్జీవన్‌రాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాల,వివిధ పార్టీల నాయకులు హజరై మహనీయునికి పూల మాలలు వేసి, సామాజిక వైద్యశాల గంట చంద్రశేఖర్ చేతుల మీదుగా కేక్‌కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు కోట రాజబాబు సింగిల్ విండో చైర్మన్ తిరుపతి రెడ్డి మాజీ ఎంపీపీ రాణిబాయి మరియు నల్లభూగ ధర్మయ్య వేమునూరి జక్కయ్య లింగాల సమ్మయ్య, నల్లబూగ సమ్మయ్య, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో అఖిల భారత అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు లింగాల రాములు ఆధ్వర్యంలో మహనీయులు బాబుజగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ మంథని నియోజక వర్గ బీసీ మహిళ అధ్యక్షురాలు కేదార గీతాబాయి, మహదేవపురం మాజీ సమితి ప్రెసిడెంట్ జి ప్రేమానందం, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

మల్హర్‌రావు(కాటారం) : డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్‌ను ఆదర్శంగా తీసుకొని యువత రాజకీయాలలోకి రావాలిలని కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య పిలుపునిచ్చారు. కాటారం మండల కేంద్రంలోని ఆదర్శ నగర్ కాలనీలో మాజీ ఉపప్రధాని డాక్టర్ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి, ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు.కార్యక్రమంలో ఆదర్శనగర్ కాలనీ కన్వీనర్ కుమార్ యాదవ్, హట్కర్ రమేష్ నాయక్, గడ్డం కొమురయ్య యాదవ్, పంతకాని మల్లికార్జున్, మధు, పందిర్ల రాజన్న,బిరెల్లి మహేష్ పాల్గొన్నారు.

వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట



అకాల వర్షంతో నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పసర గ్రామంలో ఆ పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం గుండు రామస్వామి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ ఈ నెల 3న కురిసిన వడగండ్ల వాన, అకాల వర్షంతో మండలంలో రైతులు తీవ్రంగా నష్టపోయారని మల్లారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.మండలంలోని గాంధీనగర్, మొద్దులగూడెం అమృతండ, చంద్రుతండా, బాలాజీనగర్, లక్ష్మీపురం, కర్లపెల్లి, గోవిందరావుపేట, చల్వాయి, దుంపెలగూడెం,బుస్సాపూర్ తదితర గ్రామాల్లో గుండ్లవాగు, లక్నవరం ప్రాజెక్టు కింద వేసిన వరి చేన్లు పూర్తిగా నేల కొరిగాయని, పొట్టకొచ్చిన చైన్లు భారీ వర్షంతో పూర్తిగా దెబ్బతిన్నాయని తెలిపారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. ప్రభుత్వం నష్టపోయిన పంట పొలాలను వెంటనే సర్వే చేయించి పంట నష్టం అంచనా వేయించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఒక్కొక్క ఎకరానికి 50వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రకతి వైపరీత్యాల ద్వారా నష్టం జరిగినప్పుడు ప్రభుత్వం రైతులను ఆదుకోవడం కోసం 2011 భూ అధికృత చట్టం అమలుచేసి తెలంగాణ రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల పక్షాన ఆందోళన పోరాటాల నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) మండల కమిటీ నాయకులు గుండు రామస్వామి, క్యాతం సూర్యనారాయణ, సామ మహేష్, కడారి నాగరాజు, ముమ్మడి ఉపేంద్రచారి, మారబోయిన సారయ్య, గోపిశెట్టి ఐలయ్య, సామ శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వెంకన్న సేవలు వెలకట్టలేనివి

పిఎసిఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట



ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో కొమిరిశెట్టి వెంకన్న సేవలు వెలకట్టలేనివని పిఎసిఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పీఏసీఎస్‌లో కుమిరిశెట్టి వెంకన్న పదవి విరమణ కార్యక్రమం సీఈవో తిరుపతి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చైర్మన్ ఎల్లారెడ్డి, జిల్లా సహకార అధికారి సర్దార్ సింగ్, డీసీసీబీ మేనేజర్‌లు హాజరై వెంకన్నను సన్మానించి వెంకన్న సేవలను కొనియాడారు. మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో 32ఏండ్లు పని చేసి పదవి విరమణ పొందిన కొమిరిశెట్టి వెంకన్నను సన్మానించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసిస్టెంట్ స్టాఫ్ సభ్యుడిగా ఉద్యోగాన్ని కొనసాగించి సహకార సంఘ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారని, నిరంతరం రైతులకు అందుబాటులో ఉంటూ మంచి వ్యక్తిగా పేరును సంపాదించారన్నారు. సహకార సంఘానికి వారు చేసిన సేవలు చిరస్మరణీయం అన్నారు. అసిస్టెంట్ స్టాఫ్ సభ్యుడిగా ఉద్యోగాన్ని కొనసాగించి రైతులతో మంచి పేరును సంపాదించుకుని నేడు పదవి విరమణ పొందిన శుభ సందర్భముగా వారి సేవలు ఎంతో విలువైనయని అని, వారి అత్యుత్తమ సేవలు సహకార సంఘం కోల్పోయింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘ పాలకవర్గ సభ్యులు మాచినేని సాంబశివరావు, కోమటిరెడ్డి సమ్మిరెడ్డి, పాశం మాధవ రెడ్డి, గద్దల సాంబలక్ష్మి, శ్యామల జ్యోతి-సమ్మిరెడ్డి, ముఖ్య కార్యనిర్వహణ అధికారి తిరుపతి, ఉదయ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత విద్య ప్రవేశ పరీక్షను సద్వినియోగం చేసుకోవాలి

టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త కుమారస్వామి

నవతెలంగాణ-భూపాలపల్లి

ఈ నెల 24వ తేదీన టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రవేశ పరీక్షకు నమోదు చేసుకొవాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త కుమారస్వామి కోరారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. పీపుల్స్ ప్రోగ్రెస్ ట్రస్ట్ వారు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులైన గ్రామీణ నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించే లక్ష్యంతో ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక చేస్తున్నారు. దానిలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 4,5,6 తరగతి విద్యార్థులు అర్హత పరీక్ష రాసి 5,6,7 తరగతుల్లో ప్రవేశం పొందుతారు. దీని కోసం 80 మార్కులకు ఈ ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. తెలుగు, గణితం, ఆంగ్లము, పరిసరాల విజ్ఞానం నుండి ప్రశ్నలు ఇవ్వబడతాయన్నారు.

దేశంలోనే ఆదర్శనీయ పథకం సన్నబియ్యం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి



దేశంలోనే ఆదర్శనీయమైన పథకం సన్న బియ్యం పంపిణీ అని, ధనికులతో పాటు నిరుపేదలు కూడా సన్నబియ్యం తినాలనే ఉద్దేశంతో సీఎం రేవంత్‌రెడ్డి ప్రజాప్రభుత్వం సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టిందని భూపాలపల్లి సత్యనారాయణ రావు తెలిపారు. శనివారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 9,10వ వార్డులు పుల్లూరురామయ్యపల్లిలో లబ్దిదారులకు సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దొడ్డు బియ్యం పంపిణీలో జరుగుతున్న అక్రమాలను అరికట్టడంతో పాటు పేదలకు సన్నబియ్యం అందించాలనే కృతనిశ్చయంతో ప్రజా ప్రభుత్వం ఉందని ఎమ్మెల్యే తెలిపారు. సన్నబియ్యం పంపిణీ దేశంలోని ఆదర్శ పథకం అని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉన్నా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పారదర్శక పాలన అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజల ఆలోచన విధానంలో మార్పు వచ్చినప్పుడు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈ నెల 26వ తేదీన భూపాలపల్లిలో మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, ఈ జాబ్ మేళా కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అప్పం కిషన్, గడ్డం రమేష్ చంద్ర, రెవెన్యూ అధికారులు, గ్రామస్తులు ఉన్నారు.

మల్హర్‌రావు : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుపేద కుటుంబాలకు అందిస్తోన్న సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం ఒక వరం లాంటిదని, దీన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఐత రాజిరెడ్డి అన్నారు.శనివారం మండలంలోని వల్లెంకుంట గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ప్రభుత్వం అందిస్తోందన్నారు. జాబితాలో పెరు ఉన్నవారికి బియ్యం పంపిణీ చేస్తోందన్నారు. సన్నబియ్యం పంపిణీపై రేవంత్ రెడ్డి,మంత్రి శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆయా శాఖల అధ్యక్షులు,అధ్యక్షురాళ్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యవకులు,రేషన్ డీలర్ పాల్గొన్నారు.

పేదలకు సన్నబియ్యం పంపిణీ చేయడం దేశంలోనే చారిత్రాత్మకమని కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి ఎస్సిస్ అధ్యక్షుడు దండు రమేష్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన తాడిచెర్లలో రేషన్ డీలర్ల ద్వారా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సన్నబియ్యం ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కేసారపు చంద్రయ్య, ప్యాక్స్ డైరెక్టర్ తిరుపతి రావు,మాజీ సర్పంచ్ దన్నపునేని అశోక్‌రావు, మాజీ ఎంపీటీసీ తిర్రి సమ్మయ్య, మాజీ ఉప సర్పంచ్ ఇందారపు చంద్రయ్య, కాంగ్రెస్ నాయకులు సుంట సదానందం, ఆకుల శ్రీనివాస్,రావుల ఆంజనేయులు, బొబ్బిలి రాజు, ఉదయ్, ప్రభాకర్, దుర్గాప్రసాద్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మండలంలోని మల్లారం గ్రామంలో రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించినట్లుగా కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నెరేడుగొమ్మ రాజేశ్వర్‌రావు తెలిపారు.కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ప్రకాష్‌రావు, జిల్లా కార్యదర్శి ఆవిర్నేనేని రూపేష్‌రావు, లింగన్నపేట మురళి,మాజీ ఎంపీటీసీ భూక్యా రాజు నాయక్,రెవెళ్లి లింగయ్య, లింగన్న పేట శ్రీధర్, మేకల రాజయ్య, శంకర్, మెచ్చినేని ఆగారావు, యూత్ అధ్యక్షులు లింగన్నపేట రమేష్, సూరినేని రవీందర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంతో పాటు బుస్సాపూర్, చల్వాయి, లక్ష్మీపూర్, గాంధీనగర్, కర్లపల్లి, పసర, రాఘవపట్నం, సోమలగడ్డ గ్రామాల్లో అనారోగ్యంతో బాధపడుతూ శస్త్ర చికిత్స తీసుకున్న వారికి మందుల ఖర్చుల నిమిత్తం వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కులు రాగా శనివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, పార్టీ సీనియర్ నాయకులు పైడాకుల కృష్ణమూర్తి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.



హనుమాన్‌గుడి నిర్మాణానికి రూ.10వేలు విరాళం

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని నేతాజీ నగర్‌తండా హనుమాన్ గుడి నిర్మాణానికి రూ.10వేల ఆర్థిక సహాయాన్నిఅందించినట్లు కాంగ్రెస్ పార్టీ నాయకురాలు భూక్య సుమలత తెలిపారు.ఈ సందర్భంగా సుమలత మాట్లాడుతూ పసర గ్రామపంచాయతీ శివారు నేతాజీ నగర్‌తండా హనుమంతుని గుడి నిర్మాణానికి గ్రామస్తులు అడిగిన వెంటనే విరాళం అందజేశారు. ఈ ఆర్థిక సహాయాన్ని మండల పార్టీ అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు లింగారెడ్డి, గ్రామ పార్టీ నాయకులు మిరియాల యాదగిరి, పంగ శ్రీనివాస్, గొంది కిరణ్ , కొల్లు శ్రీనివాస్, దుర్గారావు, శాంత, కృష్ణ, నేతాజీ నగర్ తండావాసులైన ధరావత్ పున్నం, బద్దు, రాజశేఖర్, వెంకటి, బాలు, వీరునాయక్ గుడి నిర్మాణానికి ఆర్థిక సహాయాన్ని అందించారు.



స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-గోవిందరావుపేట

తమతో కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థి అనారోగ్యంతో మృతి చెందగా స్పందించిన పూర్వ విద్యార్థులు బాధిత కుటుంబానికి శనివారం రూ.28వేల500 ఆర్థిక సహాయాన్ని అందించారు. మండల కేంద్రానికి చెందిన కుసుమ రమేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. తమతో చదువుకున్న మిత్రుడు తమ కళ్ల ముందు అనారోగ్యం బారిన పడి మృతి చెందడంతో తోటి మిత్రులను కలచివేసింది. ఆర్థికంగా వెనుకబడిన రమేష్ కుటుంబానికి ఆసరాగా ఉండాలన్న తలంపుతో స్పందించిన పూర్వ విద్యార్థులు రమేష్ తల్లికి ఆర్థికసాయం అందించి మిత్ర ఉదారతను చాటుకున్నారు. కార్యక్రమంలో రమేష్ మిత్ర బందం గుండెబోయిన పోషాలు, నిమ్మగడ్డ సతీష్, సూరినేని కుమార్, కుసుమ గోపి, వలపదాసు ఏడుకొండలు, పెరువాల సురేష్, వెల్లంకి శ్రీధర్ పాల్గొన్నారు.



ప్రజా భద్రత కోసమే కమ్యూనిటీ పోలీసింగ్

పస్రా సీఐ రవిందర్, ఎస్సై శ్రీకాంత్

నవతెలంగాణ-తాడ్వాయి

ప్రజల భద్రత కోసమే కమ్యూనిటీ పోలీసింగ్ అని పస్రా సిఐ గద్ద రవీందర్ అన్నారు. శనివారం మండలంలోని లింగాల గ్రామపంచాయతీ పరిధిలో దట్టమైన అడవి ప్రాంతంలో ఉన్న కోడిశెల ఆదివాసి గ్రామంలో తాడ్వాయి ఎస్సై ననిగంటి శ్రీకాంత్‌రెడ్డి, పోలీసులతో కలిసి కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేరం జరిగిన తర్వాత స్పందించడం కంటే జరగడానికి ముందే దాన్ని నిరోధించడం దీని ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, హెల్మెట్ వాడకం, మద్యం సేవించకుండా, సీటు బెల్టు ధరించి వాహనం నడపడం, పరిమితి వేగం ఇలాంటి అనేక భద్రతను పాటిస్తూ వాహనాన్ని నడిపినప్పుడు ప్రమాదాలు జరగవు అని వారు సూచించారు. బాల్యవివాహాలు పిల్లల భవిష్యత్తును నాశనం చేస్తాయని, అమ్మాయికి 18ఏళ్లు, అబ్బాయికి 21 సంవత్సరాలు నిండాకే వివాహాలు చేయాలని తెలిపారు. గ్రామంలో సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వివరించారు. యువకులు మత్తు పదార్థాల పట్ల బానిసలు కావద్దని సూచించారు. గుడుంబా, గంజాయి లాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొంటే శిక్షారులవుతారని హెచ్చరించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్నో సంక్షేమ పథకాలను ఉపయోగించుకొని, విద్యను బాగా కష్టపడి చదివి యువత ఉన్నత శిఖరాలను అధిరోహించి మంచి ఉద్యోగాలు సాధించాలని కోరారు. అసాంఘిక కార్యకలాపాలకు చోటు ఇవ్వరాదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సివిల్, సిఆర్పిఎఫ్ పోలీసులు, గ్రామస్తులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం అక్కడ నుండి పక్కనే ఉన్న గుత్తికొయగూడాన్ని సందర్శించి పరిశీలించారు. గుత్తి కోయలు కష్టపడి ఉన్నత స్థాయికి ఎదగాలని, అసాంఘిక కార్యక్రమాలకు వెళ్ళరాదు అన్నారు. ఎవరితో, పొరుగువారితో ఎలాంటి గొడవలు లేకుండా, గ్రామస్తులతో కలిసిమెలిసి జీవించాలని సూచించారు.

సీతారాముల కల్యాణానికి ఆలయాలు ముస్తాబు

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని కాటాపూర్‌లోని రామాలయంలో నేటి నుండి శనివారం నుంచి సోమవారం వరకు శ్రీరామ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు.ఈ వేడుకల సందర్భంగా ఆలయాలను ముస్తాబు చేశారు. మండలంలోని 18 గ్రామ పచాయతీలో కూడా ఘనంగా శ్రీరామన వేడుకలు నిర్వహించనున్నారు.

నవతెలంగాణ
4
జనగామ
ఆదివారం | ఏప్రిల్ 06, 2025 | www.navatelangana.com



సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకం

ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

రాష్ట్రంలో పేద, ధనిక వివక్షత లేకుండా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం చారిత్రాత్మకమని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పెద్ద తండా (కె) గ్రామంలో గల లావుడియా రామదాస్ నాయక్ తయారుచేసిన సన్న బియ్యం అన్నంను పూరి గుడిసెలో ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ లావుడియా మంజుల తో కలిసి తిన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్నబియ్యం పథకం పేదలకు వరంలాంటిదని అన్నారు. సన్న బియ్యంతో పాటు తొమ్మిది రకాల వస్తువులను అందించేందుకు చర్యలు చేపట నున్నట్లు వివరించారు. సన్న బియ్యం అమ్ముకునేందుకు వీలు లేకుండా చర్యలు చేపట్టామని, సన్న బియ్యం పథకాన్ని పేద ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం త్రాగునీటి సమస్యతో పాటు వీధి దీపాలు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానిక మహిళలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో ప్రజల ముందే ఫోన్లో మాటాడుతూ సమస్యను వెంటనే పరిష్కరించాలని, త్రాగునీటి సమస్య పరిష్కారానికి పైపులైన్ నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిప దికన చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, నాయకులు భాస్కర్ నాయక్, మహేందర్ రెడ్డి, యాకాంతారావు, ఎండి మదర్, ఎండి సలీం, కమ్మగాని నాగన్న గౌడ్ పాల్గొన్నారు.

జనగామ కలెక్టరేట్ : జనగామ మండలం వడ్లకొండ గ్రామంలో శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుగు బాలరాజు గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు దండెబోయిన ధర్మేందర్, నాయకులు మధుసూదన్, ప్రభాకర్, నగేష్ పాల్గొన్నారు.



జీపీ కార్మికుడు నాగరాజుకు ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించాలి

సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు

నవతెలంగాణ-జనగామ

ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై తీవ్ర గాయాలైన గ్రామపంచాయతీ కార్మికుడు వేల్పుల నాగరాజుకు ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ (సిఐటియు)జిల్లా గౌరవ అధ్యక్షులు రాపర్తి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణలో గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం సిహెచ్ మల్లాచారి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాపర్తి రాజు మాట్లాడుతూ రఘునాథ్‌పల్లి మండలం మేకలగట్టు గ్రామంలో ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతుకానికి గురై స్తంభంపై నుండి కింద పడి తీవ్రంగా గాయపడిన గ్రామపంచాయతీ కార్మికుడు వేల్పుల నాగరాజుకు పంచాయతీరాజ్ శాఖ నుండి ప్రభుత్వం బాధ్యత వహించి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. మల్టీపర్పస్ వర్కర్ విధానం పేరుతో అన్ని పనులు అందరు చేయాలని కార్మికులను ఒత్తిడి చేయడం ఫలితంగా విద్యుత్ స్తంభానికి వీధిలైట్లు వేస్తున్న క్రమంలో ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. వెంటనే మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని , ప్రమాదానికి కారణమైన సంబంధిత పంచాయతీ అధికారులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా పంచాయతీ కార్మికులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా నాయకులు బి బాల నరసయ్య, పగిడిపల్లి మల్లేష్, ఉమ్మగోని రాజేష్, బి సత్యనారాయణ, కొయ్యడ బిక్షపతి, ఎస్ రాజు , తూడి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత

ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

మహర్షి విద్య మందిర్ 30వ వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-పాలకుర్తి



గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని చెన్నూరు మహర్షి విద్యా మందిర్ ప్రైవేటు ఉన్నత పాఠశాలలో నిర్వహించిన 30వ వార్షికోత్సవ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటాచారి అధ్యక్షతన జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల కలయిక కోసం మహర్షి విద్యా మందిర్ గెట్టుగెదర్ కార్యక్రమాన్ని నిర్వహించడం మరువలేని అనుభూతి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ లావుడియా మంజుల, పాఠశాల ప్రిన్సిపాల్ నరేందర్ రెడ్డి, డైరెక్టర్లు భుజంగరావు, గిరగాని సమ్మయ్య గౌడ్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుస్కూరి రమేష్ రావు లతో పాటు పూర్వ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్ మూర్తి

నవతెలంగాణ-జనగామ



ఈ నెల 8వ తేదీన నిర్వహించబోయే ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను జయ ప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్య క్షులు ఆర్ ఎల్ మూర్తి పిలుపునిచ్చారు. శనివారం జనగామ జిల్లా కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు దడిగ సందీప్ అధ్యక్షతన నిర్వహించిన ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశంలో ఆర్ ఎల్ మూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల విషయంలో ప్రభుత్వం మొండి వైఖరిని మార్చు కొని భూమిని హెచ్‌సియు పేరిట రిజిస్ట్రేషన్ చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్నాఫీజు రియాంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ లను వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దడిగే సందీప్, బానోతు ధర్మబిక్షం, జిల్లా ఉపాధ్యక్షులు పొదల లవకుమార్, దాసగాని సుమ, జిల్లా సహాయ కార్యదర్శులు భూక్యా యాకన్నా రాథోడ్, రమేష్, నాయకులు ఆర్య, మురళి, రాజేష్, రమేష్ పాల్గొన్నారు.

నేడు శ్రీ రామనవమి శ్రీ సీతారాముల కళ్యాణం

ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించనున్న ఎమ్మెల్యే, ఎంపీ

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం లోని జీడికల్ గ్రామంలో స్వయంభువుగా వెలసిన శ్రీ వీరాచల జిడికంటి శ్రీ రామచంద్రస్వామి దేవాల యం, నవాబు పేట గ్రామంలో కొలువై న శ్రీ కొదండ రామ స్వామి దేవాలయం ఆవరణలో శ్రీ రామనవమి సందర్భంగా శ్రీ సీతారాములకళ్యాణం మహెూ త్సవం కార్యక్రమానికి ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు ప్రభుత్వం తరపున స్వామి వారి కల్యాణానికి పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపి కడియం కావ్య సమర్పించనున్న ఈఓ వంశీ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి కళ్యాణం తిలకించగరలని కోరారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య

నవతెలంగాణ-జఫర్‌గడ్



మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు రాపర్తి సోమయ్య పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ రైతులు వరి పంటను కోసి ధాన్యం అమ్ముకోవడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. వెంటనే ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని అన్నారు. రైతులు వరి పంటను కోయడం జరిగింది. వరి ధాన్యం కల్లాల వద్ద నిలువ ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాల వల్ల రైతులు వరి ధాన్యం తడిసి ఆగమే పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వం మాత్రం దానం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకుండా చోద్యం చూస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నక్క యాకయ్య, వేల్పుల పెదరాములు , ఎండి సంసుద్దీన్, ఎర్ర రవి, తాటికాయల బాబు, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల పక్షాన నిలిచే ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నవతెలంగాణ-జఫర్ గడ్

చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే పథకం సన్న బియ్యం పంపిణీ పథకం,పేద ప్రజల పక్షాన నిలిచే ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని రఘునాథ్‌పల్లి, కూనూర్, కోణాచలం, జఫర్ గడ్, తీగారం గ్రామాలలో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించి మాట్లాడుతూ పేదల కడుపు నింపే పథకం సన్న బియ్యం పంపిణీ పథకం,ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పథకాలకు పెద్ద పీట వేస్తుందన్నారు. రాష్ట్రంలో పేదవాళ్ళు, పెద్దవాళ్ళు అనే తేడా లేకుండా అందరూ ఒకే రకమైన బియ్యం తినాలి అనే ఆలోచనతో దేశ చరిత్రలోనే చరిత్రత్మకమైన నిర్ణయం తీసుకున్న మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అభివర్ణించారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో విప్లవాత్మక మార్పు తీసుకువస్తూ తెల్ల రేషన్ కార్డు దారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ పథకానికి శ్రీకారం చుట్టారని కొనియాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం 90లక్షల రేషన్ కార్డులు ఉండగా 2కోట్ల 81లక్షల 50వేల మంది లబ్ధిదారులు ఉన్నారని, ఇప్పుడు కొత్తగా వచ్చిన దరఖాస్తుల ద్వారా మరో 10లక్షల కొత్త రేషన్ కార్డులు మంజూరు కానున్నాయని మొతంగా 1కోటి రేషన్ కార్డుల ద్వారా 3కోట్ల 10లక్షల మందికి లబ్ది చేకూరానుందని తెలిపారు. మొత్తం బియ్యం పంపిణీకి 13వేల 500కోట్లు ఖర్చు అవుతుందని అందులో రాష్ట్ర ప్రభుత్వ వాటా 8వేల కోట్లు అయితే కేంద్ర ప్రభుత్వ వాటా 5వేల 500కోట్లు అని తెలిపారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలకు పెద్ద పీట వేస్తుందని తెలిపారు. నియోజకవర్గంలో గత పాలకులు అవినీతి, అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా మారారని ఆరోపించారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుండి అంటింటిని గాడిలో పెట్టె ప్రయత్నం చేస్తున్నానని, ఒక్క ఏడాదిలోనే నియోజకవర్గ అభివృద్ధికి 800కోట్లు మంజూరు తీసుకువచ్చి స్వయంగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపనలు చేయించానని వెల్లడించారు. శంకుస్థాపనలు చేసిన పనులన్నీ టెండర్లు పూర్తి అయి పనులు ప్రారంభం అయ్యాయని 2ఏళ్లలో అభివృద్ధి పనులను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తానని హామీ ఇచ్చారు. నాకున్న ఏకైక ఎజెండా నియోజకవర్గ అభివృద్ధి, ప్రతీ ఎకరానికి సాగు నీరు అందించడం మాత్రమేనని పేర్కొన్నారు. నేను ఎక్కడా తప్పు చేయను, ఎవరి ముందు తల వంచనని



స్పష్టం చేశారు. రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ తోడ్పాటు అందించాలని కోరారు.కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, ఆర్డీవో వెంకన్న, తాసిల్దార్ శంకరయ్య, మంచాల ఎల్లయ్య, డీలర్ల సంఘం మండల అధ్యక్షులు తాళ్లపల్లి ఎల్ల గౌడ్, ప్రధాన కార్యదర్శి ఇల్లెందుల సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు







మానవతావాది డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ ఆశయాలను ముందు తరాలకు అందిద్దాం

జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

నవతెలంగాణ-జనగామ

మానవతావాది, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సమతావాది డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ ఆశయాలను భవిష్యత్ తరాలకు అందించే విధంగా లక్ష్యంతో ముందుకుపోవాలని అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని రహదారులు భవనాల అతిథి గృహం వద్ద ఉన్న జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ 118వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో డి.సి.పి. రాజ మహేంద్ర నాయక్, ఏ.సి.పి. నితిన్ చేతన్, ప్రజాప్రతినిధులు, అధికారులు, కలిసి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దళితుడిగా జన్మించి కృషి, పట్టుదలతో, ఉన్నత ఆశయాలతో, ఉన్నత విద్యాభ్యాసం తో బీహార్ నుండి శాసనసభలో అడుగిడి వ్యవసాయ, రైల్వే, రక్షణ, కార్మిక మంత్రిగా అనేక శాఖలను సమర్థవంతంగా నిర్వహించారని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న రిజర్వేషన్లతో విద్యలో రాణించాలని, విద్యతోనే ఏదైనా సాధ్య పడుతుందని ఆనాడే ఆలోచించిన గొప్ప వ్యక్తి అన్నారు.

అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులను శాలువాలతో సన్మానించారు. తదుపరి సహపంక్తి భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గోపిరామ్, జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి అధికారి డాక్టర్ విక్రమ్, ఎస్సి కార్పొరేషన్ ఈడీ మాధవి లత, బి.సి.సంక్షేమ అధికారి రవీందర్, కార్మిక శాఖ అధికారి కుమారస్వామి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, కల్నల్ భిక్షపతి, డాక్టర్: సుగుణాకర్, రాజమౌళి డాక్టర్: కృష్ణ, డాక్టర్ వంశీ ప్రీతి దయాళ్,ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు మేడే శ్రీనివాస్, అధ్యక్షులు వెంకటస్వామి, ఉత్సవ నిర్వహణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం డాక్టర్ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను ఎమ్మెల్యే గారు గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ బాబు జగ్జీవన్‌రామ్‌ను ఆదర్శంగా తీసుకోవాన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు శ్రీశైలం, మల్లిగారి రాజు, విజయ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి : పేదల అభివృద్ధి ధ్యేయంగా, అణగారిన వర్గాల ఆశాజ్యోతి గా బాబు జగ్జీవన్ రామ్ కృషి చేశాడని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను పురస్కరించుకొని శనివారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జగవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావుడియా మంజులతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో

బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో గల రాజీవ్ చౌరస్తాలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు చెరిపెల్లి యాదగిరి స్వామి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రు, సరేష్, విజయేందర్, యాదగిరి పాల్గొన్నారు.

బచ్చన్నపేట : మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి ఉత్సవాలు అంబేద్కర్ జగ్జీవన్ రావ్ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షులు కంత్రి సత్తయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా కంత్రి సత్తయ్య వహించగా కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పైసా రాజశేఖర్ మాదిగ, అల్వాల నర్సింగరావు మాదిగ, జిల్లా కార్యదర్శి అల్వాల రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపిటిసి నల్లగొని బాలకిషన్ గౌడ్, అల్వాల ఎల్లయ్య, బిఆర్ఎస్ నాయకులు, వడ్డేపల్లి మల్లారెడ్డి, కాంగ్రెస్ నాయకులు గుర్రం బాలరాజ్, జిల్లా రాజేశ్వర్, టిడిపి రాష్ట్ర నాయకులు అల్లాదుర్గం వెంకటేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అల్వాల్ రమేష్, కోడూరు మహాత్మ చారి, కిసాన్ సెన్ జిల్లా నాయకులు నారాయణరెడ్డి, బుడగ జంగాల మండల అధ్యక్షులు సిరిపాటి రామదాసు తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘనపురం : మండల కేంద్రం తోపాటు అన్ని గ్రామాల్లో శనివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సురేష్, రవీందర్ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, అనుబంధం సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలం తరహాలో వల్మీడీలో సీతారాముల కళ్యాణం

ఏర్పాట్లను పరిశీలించిన జనగామ డిసిపి

హాజరుకానున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

శ్రీరామ నవమి వేడుకలను పురస్కరించుకొని నేడు ఆదివారం మండలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం సీతారాముల కళ్యాణానికి ముస్తాబయింది. భద్రాచలం తరహాలో వల్మీడీలో సీతారామచంద్ర స్వామి కళ్యాణాన్ని నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశారు. రాములోరి కళ్యాణాన్ని చూసేందుకు భక్తులు వేలాదిగా తరలిరావాలని ప్రచారాలు నిర్వహించారు. కళ్యాణ ఏర్పాట్లను జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్, వర్ధన్నపేట ఏసిపి అంబటి నర్సయ్య లు ఆలయాన్ని సందర్శించి పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా బందోబస్తు చర్యలు చేపడుతున్నామని పోలీసులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లను పూర్తి చేశారు. చలువ పందిళ్ళు వేశారు. మెట్ల మార్గంతో పాటు ఘాట్ రోడ్డు మార్గాన వచ్చే భక్తులకు వేసవిని దృష్టిలో పెట్టుకొని ఆలయం ఆధ్వర్యంలో కార్పెట్లను ఏర్పాటు చేశారు. భక్తులకు త్రాగునీటి సమస్య తలెత్తకుండా నివారణ చర్యలు చేపడుతున్నారు. కళ్యాణం సందర్భంగా భక్తులకు అందుబాటులో ఉండే విధంగా స్క్రీన్‌లను ఏర్పాటు చేస్తున్నారు. సీతారాముల కళ్యాణానికి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్ జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలు హాజరవుతున్నారు. సీతారాముల కల్యాణానికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పట్టు వస్త్రాలను సమర్పస్తారు. హనుమండ్ల ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.



కళ్యాణానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు చేపట్టామని ఆలయ ఇన్చార్జి ఈవో సల్వాది మోహన్ బాబు తెలిపారు. కళ్యాణం లో పాల్గొనే భక్తులు సహకరించాలని కోరారు. కళ్యాణ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని ఎస్సై దూలం పవన్ కుమార్ శనివారం తెలిపారు. డిసిపి ఆదేశాల మేరకు వర్ధన్నపేట ఏసీపి అంబటి నరసయ్య పర్యవేక్షణలో పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో 8 మంది ఎస్ఐలు 100 మంది పోలీస్ సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు కలిపిన పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఆలయ ఈవో ద్వారా వాహన పాసులు పొందిన వారికి వాహనాలను ఘాట్ రోడ్డు మార్గాన వెళ్లేందుకు అనుమతి ఇస్తామని తెలిపారు.

నకిలీ రసీదు కలకలం

శ్రీ సీతారామచంద్ర స్వామికే మోసం

శ్రీరామ నవమి వేడుకలను పురస్కరించుకొని నేడు ఆదివారం జరిగే శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ వేడుకలకు ఆలయం నుండి ఆహ్వానిస్తున్నట్లు నకిలీ రసీదు బుక్ ను తయారుచేసి దాతలకు, కళ్యాణం లో పాల్గొనే భక్తులకు కార్యనిర్వహణ అధికారిగా సంతకం చేసి భక్తులకు అందించడంతో మండలంలో నకిలీ రసీదు కలకలం రేపింది. ఆలయ అధికారులు వల్మీడీలో జరిగే శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణంలో పాల్గొనే భక్తులకు ఆలయ సిబ్బంది 2016 రుసుముతో రసీదును భక్తులకు అందజేశారు. అదే తరహాలో నకిలీ బుక్ ను తయారు చేసి కార్యనిర్వహణ అధికారి పేరు వద్ద సంతకం చేయడంతో పలు అనుమానాలకు దారితీసిందని స్థానిక ప్రజలు అనుమానం వ్యక్తం చేశారు. కళ్యాణం లో పాల్గొనేందుకు ఆలయ అధికారులు 2016 నగదు స్వీకరించి రసీదును అందజేశారని హనుమకొండ కు చెందిన గండ్ర ప్రవీణ్ రావు శనివారం తెలిపారు. ఆలయ అధికారులు ముద్రించిన రసీదు బుక్, ఆలయ అధికారుల పేరుతో తయారుచేసిన నకిలీ బుక్ రసీదులను చూసి స్థానిక ప్రజలు అవాక్కయ్యారని సమాచారం. శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం పేరుతో నకిలీ రసీదులతో మోసాలకు పాల్పడటం పట్ల మండలంలో చర్చనీయాంశంగా మారింది.



రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు

ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-పాలకుర్తి

రాజకీయాలకు అతీతంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అందించేందుకు కృత నిశ్చయంతో పనిచేస్తున్నామని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులతో పాటు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాటాడుతూ పేదల కళ్ళలో ఆనందాన్ని చూడాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా సంప్రదించవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావుడియా మంజుల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, దేవస్థాన మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్ తదితరులు పాల్గొన్నారు.



కొడకండ్ల : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. అనంతరం 4 లక్షల రూపాయ లతో నిర్మాణం చేపట్టిన తాసిల్దార్ ఛాంబర్ ను ఆమె ప్రారంభిం చారు. అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి, మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి మండల కేంద్రానికి ఇంటర్కేటెడ్ పాఠశాలలను మంజూరు చేయడం జరిగిందన్నారు. మండల కేంద్రంలో పద్మశాలి సోదరుల అభ్యున్నతి కోసం టెక్స్టైల్ పార్క్ నిర్మాణం చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల స్థాయి నాయకులతో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించాలి

కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పొట్ల శేఖర్

నవతెలంగాణ-బచ్చన్నపేట



బచ్చన్నపేటలోని ప్రజా సంఘాల కార్యాలయంలో కెవిపిఎస్ విస్తృతస్థాయి సమావేశం కళ్లెం శైలజ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశానికి కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బోట్ల శేఖర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మండలంలో ప్రజలు దళితులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, దళితులకు రేషన్ కార్డులు, ఇండ్లు లేక, వితంతు వృద్ధాప్య పెన్షన్లు రాక దళితవాడలో మౌలిక వసతులు సక్రమంగా లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం దళితు లను చిన్నచూపు చూస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు న్యాయం చేస్తానని చెప్పి ఏమి చేయలేదన్నారు. అనంతరం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా కళ్లెం శైలజ, అధ్యక్షులు తుడుం మధు, కార్యదర్శి గంధమాల మనోహర్, ఉపాధ్యక్షులు కొమ్ము శిరీష బొట్టు కరుణాకర్, సహాయ కార్యదర్శి పికిలి భాగ్య, శ్రీపతి నరేష్ కమిటీ సభ్యులు కర్రే రాములు,కమ్మడి మహేష్,జేరిపోతుల జగన్,మానేపల్లి శ్రీకాంత్, కర్ర ఉదయ్ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ..



నవతెలంగాణ-మహబూబాబాద్

అనారోగ్య బాధితులకు ముఖ్యమంత్రి రేవంత్ సర్కార్ తీవ్రమైన అన్యాయం చేస్తుందని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ విమర్శించారు. మహబూబాబాద్ జిల్లా, డోర్నకల్ నియోజకవర్గ పరిధిలోని ప్రజలు అనా రోగ్యంతో బాధపడుతూ వివిధ ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు సీఎం ఆర్ ఎఫ్ ద్వారా మంజూరైన రూ.5,91,000/- రూపాయల విలువగల చెక్కులను మాజీ మంత్రి, సత్యవతి రాథోడ్ మహబూబాబాద్ లోని వారి క్యాంపు కార్యాలయంలో శనివారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆర్ఎస్ నాయకులు బోడ శ్రీనునాయక్, బాధే నాగయ్య, సూరయ్య, కిషన్, అర్జున్ చౌహన్, జీవన్, రమేష్, బొమ్మకంటి వెంకట్‌లు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మించాలి

- విప్ రామ చంద్రు నాయక్ కు వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-మహబూబాబాద్

కురవి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గందసిరి జ్యోతి బసు, పట్ల మధులు డిమాండ్ చేశారు. శనివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రునాయక్‌కు వినతిపత్రం అందజేశారు.. అనంతరం వారు మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గంలోని కురవిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. కురవి మండలంలోని చాలా గ్రామాల విద్యార్థులు పైచదువుల నిమిత్తం ఖమ్మంకు వెళ్లవలసిన పరిస్థితి వచ్చిందని తెలియజేశారు.. అలాగే కురవి మండల కేంద్రంలో ఎస్సీ బాలికల వసతి గృహానికి సొంత భవనాన్ని నిర్మించాలని ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్‌ను కోరారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు గుండ్ల రాకేష్, కురవి మండల కార్యదర్శి కొలిపాక వీరేందర్, నాయకులు మనోజ్, మహేష్, వినోద్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



వ్యాపారులు నిర్లక్షం వహిస్తే సహించేది లేదు

- ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

రైతుల పంట ఉత్పత్తి కొనుగోళ్లలో వ్యాపారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ అన్నారు. శనివారం మహబూబాద్ వ్యవసాయ మార్కెట్‌ను ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీనాయక్, డోర్నకల్ ఎమ్మెల్యే, విప్ రామచంద్రునాయక్‌లు సందర్శించారు. మొన్న కురిసిన అకాల వర్షం వల్ల రైతులు మార్కెట్ కు తెచ్చిన మిర్చి బస్తాలు తడవడంతో మార్కెట్ యార్డు లోని మిర్చి యార్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీనాయక్ మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజను మార్కెట్ వచ్చిన వెంటనే దానిని ఖరీదు చేసి వెంటనే దానిని కాంటాలయ్యేలా చూడాలని, ఎవరైనా వ్యాపారులు నిర్లక్షం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు అంతేకాకుండా మార్కెట్‌లో ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

వికలాంగులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండదండ

- ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీనాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్



వికలాంగులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండదండగా ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ అన్నారు. శనివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇండియా క్రిస్టియన్ మినిస్ట్రియన్ వారి ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీనాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్ చేతుల మీదుగా40 మంది దివ్యాంగులకు వీల్ చైర్లను పంపిణీ చేశారు. ఆ వీల్ చైర్ లో దివ్యాంగున్ని చైర్ లో కూర్చో బెట్టి బండిని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ తోసుకుంటూ వెళ్లారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్ మాట్లాడుతూ మానుకోట నియోజక వర్గంలో అంగవైకల్యంతో పూర్తిగా నడవలేని వారికోసం ఇండియా క్రిస్టియన్ మినిస్ట్రియన్ స్వచ్ఛందంగా సంస్థ వారు ముందుకు వచ్చి 40 మంది దివ్యాంగులకు వీల్‌చైర్ లు పంపిణీ చేయడానికి ముందుకు వచ్చినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అంతే కాకుండా మానియోజక వర్గంలో ఇలాంటి కార్యక్రమం చేపట్టడం చాలా ఆనంద దాయకమన్నారు. వికలాంగుల కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎల్లవేళల అండగా ఉంటుందని వారికి ఆర్థికంగా కూడా తోడ్పడుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మార్కెట్ చైర్మన్ సుధాకర్ నాయక్, ఇండియన్ క్రిస్టియన్ మినిస్ట్రియన్ సంస్థ సభ్యులు పాస్టర్లు బానోతు సేవ్యానాయక్, గుండె సత్యం, పండరినాథ్, పత్తి పాలు, కె.మహేందర్, జీవి ఏసు పాదం వీరితో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు

- విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్

నవతెలంగాణ-మరిపెడ



శ్రీరాములవారి దయతో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రు నాయక్ ఆకాంక్షించారు. శనివారం ఆయన మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. శ్రీరామనవమిని ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని, ఆలయాలను సందర్శించి రామచంద్ర వారికి ప్రత్యేక పూజలు చేయాలన్నారు. సీతారామ చంద్రుల కల్యాణాన్ని ప్రజలు తిలకించాలన్నారు. తెలుగు సంవత్సరం అన్ని వర్గాల వారికి కలిసి రావాలని ఆకాంక్షించారు. డోర్నకల్ నియోజకవర్గ ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు.

సామాజిక న్యాయ సాధన క్యాంపెయిన్‌ను జయప్రదం చేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్

నవతెలంగాణ-మహబూబాబాద్

నేటి నుండి 14వ తేదీ వరకు సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగే సామాజిక న్యాయ సాధన క్యాంపెయిన్ ను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ కార్మికులను కోరారు. శనివారం పెరుమాండ్ల జగన్నాథం భవనంలో సీఐటీయూ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు అధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో ఉపేందర్ మాట్లాడుతూ శాస్త్ర, సాంకేతిక రంగాల్లో అభివృద్ధి సాధించినప్పటికీ దేశంలో కులం, మతం, ప్రాంతం, లింగ బేధం లాంటి సామాజిక రుగ్మతలు కార్మిక వర్గాన్ని ఐక్యం కాకుండా అడ్డుగా ఉండటంతో దోపిడి వర్గాలు కార్మిక వర్గ ఐక్యతను విచ్ఛిన్నం చేసి తమ ప్రయోజనాలను కాపాడుకుంటున్నాయని విమర్శించారు. శ్రమ దోపిడి, సామాజిక అణిచివేత, వివక్షలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలతో శ్రామిక వర్గ ఐక్యత కోసం సీఐటీయూ కృషి చేస్తుందని అందులో భాగంగానే సామాజిక న్యాయ సాధన క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. 6న కార్మికోద్యమ నేత సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షులు బిటి రణదివే వర్ధంతి, 10న శ్రామిక మహిళా ఉద్యమ నేత విమల రణదివే జయంతి, 11న సామాజిక సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే జయంతి, 14న రాజ్యాంగ నిర్మాత, ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా ఆఫీసు బేరర్స్ సమ్మెట రాజమౌళి, కుమ్మరికుంట్ల నాగన్న, ధార స్నేహబిందు, ఏసుమళ్ళ సంపూర్ణ జిల్లా నాయకులు జల్లే జయరాజు, వల్లాల వెంకన్న, జమ్ముల శ్రీనివాస్, బాబుగౌడ్, మొయినుద్దీన్, పురుషోత్తం, శ్రీను, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



కుల వివక్షను ఎదిరించిన వ్యక్తి బాబుజగ్జీవన్ రామ్

















- విప్ డాక్టర్ రామచంద్రునాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

చిన్నతనంలోనే అంటరానితనాన్ని, కుల వివక్షను ధైర్యంగా ఎదిరించిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా శనివారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్, ఎమ్మెల్సీ రవీందర్ రావు, జిల్లా అధికారులు సంబంధిత ప్రజాప్రతినిధులతో కలిసి నిర్వహించారు. అంతకుముందు పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ బీహార్ లోని చిన్న గ్రామంలో పుట్టి, దేశ స్థాయిలో అత్యున్నత పదవులను అలంకరించారన్నారు, స్వాతంత్ర్య సమరంలో పాల్గొని జైలు జీవితం గడిపారన్నారు. భారతదేశ తొలి కార్మిక శాఖ మంత్రిగా తదుపరి వ్యవసాయ, రక్షణ శాఖలను నిర్వహించి దేశంలో అత్యధిక కాలం కేంద్ర మంత్రిగా కొనసాగిన రికార్డు ఆయన సొంతం అన్నారు. 1936 నుండి 1986 వరకు 50 సంవత్సరాలు చట్ట సభలలో సభ్యునిగా ఉండడం వరల్డ్ రికార్డ్ అన్నారు. అన్ని వర్గాల ఆదరణ, సేవాభావంతోనే ఆయన అన్ని దశాబ్దాలు రాజకీయ, ప్రజా జీవితంలో కొనసాగారని, నేటి రాజకీయ నాయకులకు బాబు జగజ్జీవన్ రామ్ ఆదర్శమన్నారు. నేటి యువతరానికి మహనీయుల జీవిత చరిత్ర తెలియ జేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా యువత లబ్ధి పొందాలని సూచించారు. ఈజయంతి వేడుకలలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, సాంఘిక సంక్షేమ అధికారి నరసింహస్వామి, డీపీవో హరిప్రసాద్, జిల్లా అధికారులు, దళిత సంఘాల ప్రతినిధులు, తదితర నాయకులు పాల్గొన్నారు.

మహబూబాబాద్:

రాబోయే తరాలు జగ్జీవన్‌రామ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీనాయక్ అన్నారు శనివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగాఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీనాయక్ , మహనీయులు జగ్జీవన్‌రామ్‌కు పూలమాలవేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి సందర్భంగా మహబూబాబాద్ పట్టణంలో జయంతి వేడుకలను ఘనంగా నివాళులర్పించామన్నారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ సేవలను కొనియాడారు. వారి ఆశయాలను సాధించే దిశగా ముందడుగు వేయాలన్నారు. రాబోయే తరాలకు ఆయన చరిత్రను వివరించే విధంగా ఆయన బాటలో నడవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రునాయక్, మార్కెట్ చైర్మెన్, అధికారులు, జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, మాజీ వార్డ్ కౌన్సిలర్లు, యూత్ నాయకులు, కార్యకర్తలు, వివిధ సంఘాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు..

కలెక్టర్ నివాళి

మహబూబాబాద్:

భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా పట్టణంలోని రైల్వే స్టేషన్ దగ్గర బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రాంచంద్రునాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, బీసీ సంక్షేమ శాఖాధికారి నరసింహస్వామి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్, మహబూబాబాద్ ఆర్‌డీవో కృష్ణవేణి, మున్సిపల్ కమిషనర్ రవీందర్, ఎమ్మార్వో భగవాన్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మహబూబాబాద్:

కేవీపీఎస్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలను శనివారం స్థానిక పెరుమాళ్ళ జగన్నాథం భవనంలో మందుల మహేందర్ అధ్యక్షతన జరిగిన సభలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చీపిరి యాకయ్య దుడ్డేల రామ్మూర్తిలు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ జగ్జీవన్‌రాం 1977 నుంచి 79 వరకు ఉప ప్రధానమంత్రిగా పనిచేశారని వారి స్ఫూర్తితో వారి స్ఫూర్తితో నేటి రాజకీయ నాయకులు ఆదర్శంగా తీసుకొని సమాజ మార్పు కోసం పనిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు పందుల మహేందర్, శేషం ప్రశాంత్ పులిపాక నాగరాజు, దైద సురేంద్రనాథ్, మచ్చ వెంకన్న, మాదాసు రాజు, గద్దపాటి సంతోష్, వేమూరి సర్వయ్య చెడుపాక శోభన్ బాబు, బొల్లంపల్లి సురేష్ కొమిరి సామేల్, చేపూరి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

మరిపెడ:

అణగారిన వర్గాల అభివృద్ధి కోసం, వెనుకబడిన షెడ్యూల్ కులాల ఉన్నతికి పోరాటాలు చేసిన మహానేత బాబు జగజీవన్ రామ్ అని మరిపెడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మొహమ్మద్ రియాజ్ పాషా అన్నారు. శనివారం బాబు జగజీవన్ రామ్ 118 వ జయంతిని పురస్కరించుకొని మరిపెడ మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిచారు. ఈ సందర్భంగా రియాజ్ పాషా మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త బాబు జగజీవన్ రామ్ అని కొనియాడారు. ఈకార్యక్రమంలో మరిపెడ ప్రెస్ క్లబ్ కోశాధికారి మచ్చ రాజేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జిల్లా సహాయ కార్యదర్శి జిన్నా లచ్చయ్య, మండల సహాయ కార్యదర్శి గోవర్ధన్, గౌరవ సలహాదారు వేణుగోపాల్, సభ్యులు షేక్. అక్తర్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

-సామాజిక ఉద్యమాలను బలోపేతం చేయాలి..

-జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య

మరిపెడ:

స్వాతంత్ర్య సమరయోధుడు, దళిత జన బాంధవుడు, సమతావాది, సంఘసంస్కర్త, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతిని కేవీపీఎస్ ఆధ్వర్యంలో మరిపెడ పట్టణ కేంద్రం, అబ్బాయి పాలెం, గుండెపూడి, తాళ్ళ ఊకల్ , ఎడ్జెర్ల, తదితర గ్రామాలలో శనివారం ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య మాట్లాడుతూ మహనీయుల త్యాగాల స్ఫూర్తితో బడుగు బలహీన వర్గాల ఆర్థిక, రాజకీయ, సామాజికంగా అభివృద్ధి చేయడానికి కృషి ఉద్యమించాలన్నారు. సమాజంలో ఉన్న అసమానతలను పారదోలాలని పిలుపు నిచ్చారు. ఈనెల 11న, మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి, 14న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సభలను విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో కేవీపీఎస్ మండల కన్వీనర్ బాణాల ఎల్లయ్య, మండల నాయకులు వడ్లకొండ గంగరాజు, సీఐటీయూ మండల నాయకులు నందిపాటి వెంకన్న, ఎస్ఎఫ్ఐ మండల కన్వీనర్ గోపి, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు నాగరాజ్, మున్సిపాలిటీ ఉద్యోగుల సంఘం నాయకులు కేలోథ్ శ్రీనివాస్ నాయక్, కారు డ్రైవర్ల అసోసియేషన్ నాయకులు రవి, వివిధ గ్రామాలకు చెందిన కేవీపీఎస్ నాయకులు మల్లెపంగు విజయ్ , మధుసూదన్, నరేష్, వడ్లకొండ మాల్సూర్, వడ్లకొండ రాములు, మామిడాల శ్రీకాంత్, గంట ఎల్లయ్య, జినక వెంకన్న, గంగుల వెంకటేష్, చింత వెంకటేష్, దాసరి వెంకన్న, గోపి రమేష్, తదితరులు ఉన్నారు.

-తహసీల్దార్ కార్యాలయంలో..

మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం తహసిల్దార్ కార్యాలయంలో బాబు జగజీవన్ రావు జయంతిని తహసిల్దార్ డి.సైదులు ఘనంగా నిర్వహించారు. ఆసందర్భంగా జగ్జీవన్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది వీఆర్ఏలు తదితరులు ఉన్నారు.

-ఎంపీడీవో కార్యాలయంలో..

బాబు జగ్జీవన్ రావు జయంతిని ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామోజీ, జర్నలిస్ట్ సంఘం నాయకులు జిల్లా లచ్చయ్య, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎండీ.రియాజ్ పాషా, కార్యాలయ సిబ్బంది జర్నలిస్టులు తదితరులు ఉన్నారు.

గార్ల:

దళిత వర్గంలో పుట్టి అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేసిన స్వాతంత్ర్య సమరయోధులు, సంఘసంస్కర్త, రాజకీయ వేత్త బాబు జగ్జీవన్‌రామ్ అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ అన్నారు. స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో కుల రహిత సమాజం కోసం పాటు పడిన మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ జయంతి ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి అంబటి వీరాస్వామి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు ఎస్.కె మౌలానా, కె.రామకృష్ణ, ఎం.అశోక్, నరసింహారావు, ఎస్.నాగరాజు తదితరులు ఉన్నారు.

వేసవి సెలవుల్లోనే ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు చేపట్టాలి

- విద్యా రంగానికి 15 శాతం నిధులు కేటాయించాలి
- టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సామ మల్లారెడ్డి

నవతెలంగాణ-మహబూబాబాద్



ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ బోధన అందించుటకు వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సామ మల్లారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం బాలికల ఉన్నత పాఠశాల మహబూబాబాద్‌లో జిల్లా అధ్యక్షులు ఎ.మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో ఉత్తమ విద్య వ్యవస్థ కోసం నిన్న రాష్ట్ర ముఖ్యమంత్రి , విద్యాశాఖ మంత్రి అనుముల రేవంత్ రెడ్డిలు విద్యాశాఖ అధికారులతో సమావేశం నిర్వహించి సమీక్షించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. రాష్ట్రంలో వేసవిలో ఉపాధ్యాయుల పదోన్నతులు బదిలీలు చేపట్టి సబ్జెక్టు టీచర్స్ కొరత లేకుండా చూసి అవసరమైన ఖాళీలను డీఎస్సీ నిర్వహించి నూతన నియమకాల ద్వారా నింపాలని, ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లు విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయించి పాఠశాలల్లో అన్ని మౌళిక వసతులు కల్పిస్తూ విద్యార్థులకు ఉదయం సాయంత్రం పాలు, స్నాక్స్ ఇస్తూ సెమీ రెసిడెన్షియల్ పద్ధతిలో ప్రభుత్వ పాఠశాలలను నడపాలని, అదేవిధంగా ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక విద్య ప్రవేశపెడితేనే రాష్ట్రంలో ప్రభుత్వ విద్య నిలబడుతుందని, ఉత్తమ విద్యా వ్యవస్థ సాధ్యపడుతుందన్నారు. గత రెండేళ్లుగా ఈకుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్లులను ఎటువంటి జాప్యం లేకుండా చెల్లించాలని, ధరల పెరుగుదలకు అనుగుణంగా ప్రతి ఆరు నెలలకు ఒకసారి చెల్లించాల్సిన ఐదు పెండింగ్ డీఎలను వెంటనే ప్రకటించాలని, డీఎస్సీ-2024 ఉపాధ్యాయులకు, కేజీబీవీ, మోడల్ స్కూల్స్, అన్ని రకాల గురుకుల ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలన్నారు. ఈసమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్.యాకూబ్, జిల్లా ఉపాధ్యక్షులు నామ వెంకటేశ్వర్లు, కోశాధికారి కె.నాగమల్లయ్య, కార్యదర్శులు జి.వివేక్, పి.మంజుల, డి.హుస్సేన్, ఎం.మంజుల, ఇ.రమేష్, బి.హరినాయక్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ జి.సంజీవ, మండలాల బాధ్యులు ఎం.కుమార్, కె.రాజశేఖర్, ఎం.ప్రవీణ్ కుమార్, ఎండీ.అబ్దుల్ అజీజ్, ప్రభాకర్, వెంకటేశ్వర్లు, వంశీకృష్ణ, జనార్దన్, బత్తుల శ్రీనివాస్, బి.మంగీలాల్, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

నవతెలంగాణ-తొర్రూర్



నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డి అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన 48 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన రూ.18,28,000 విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తుందన్నారు. ఆర్థికంగా, వెనుకబడిన వర్గాలకు వైద్య చికిత్సల నిమిత్తం అత్యవసర సమయంలో ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా అనేక కుటుంబాలకు జీవనోపాధి లభిస్తుందన్నారు. ప్రజారోగ్యానికి సీఎం రేవంత్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హమ్యానాయక్, మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు గంజి విజయపాల్‌రెడ్డి, పెదగాని సోమయ్య, కందాడి అచ్చిరెడ్డి, మంగళపల్లి రామచంద్రయ్య, జినుగ సురేందర్‌రెడ్డి, జలీల్, నాగిరెడ్డి, చిదిరాల రవి, యూత్ పట్టణ అధ్యక్షుడు మహేష్ యాదవ్, తాటికాయల రాణి, యశోద తదితరులు పాల్గొన్నారు.

పార్టీలతీతంగా సంక్షేమ పథకాల అమలు



- కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ
- స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి
- పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

నవతెలంగాణ-పెద్దవంగర:

ప్రజా ప్రభుత్వంలో పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు శనివారం చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. సామాజిక న్యాయానికి ప్రతీకగా కళ్యాణలక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ పథకాలు నిలుస్తాయన్నారు. అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడమే రేవంత్‌రెడ్డి ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం గడువు ఈనెల 14 వరకు పెంచామని, యువత ప్రతి ఒక్కరు రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఉచిత సన్న బియ్యం పథకం దేశానికే ఆదర్శమని, చరిత్రలో నిలిచేలా ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందన్నారు. 8 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు, 21 మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు రూ.5.98 లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గుగులోతు స్వామి నాయక్, ఆర్ఐ భూక్యా లష్కర్, పర్వీన్, తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యానాయక్, మండల ఉపాధ్యక్షుడు రంగు మురళీ, ప్రధాన కార్యదర్శి పాడిశెట్టి సైదులు గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ ముత్యాల పూర్ణచందర్, బానోతు గోపాల్‌నాయక్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బానోతు సీతారాంనాయక్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండీ.జాను, సీనియర్ నాయకులు తోటకూరి శ్రీనివాస్, ముత్తినేని శ్రీనివాస్, సలిదండి సుధాకర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు గద్దల ఉప్పలయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీసు హరికృష్ణ, డాక్టర్ సంకెపల్లి రవీందర్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిలుక దేవేంద్ర, బెడద మంజూల, ఉప్పలయ్య, ఆవుల మహేష్, సుంకరి అంజయ్య, చిలుక సంపత్, పవన్, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ ఎరుకుల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ధ్వంసమైన రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి..

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలువాల వీరయ్య

నవతెలంగాణ-మరిపెడ



గత సంవత్సరం జూలై ఆగస్టు నెలలో వరద తాకిడికి ధ్వంసమైన రహదారి వ్యవస్థను వెంటనే మెరుగుపరచాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలువాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయిపాలెం గ్రామంలో శనివారం ఆయన దెబ్బతిన్న రోడ్లను పరిశీలించారు. ఈసందర్భంగా వీరయ్య మాట్లాడుతూ అతివృష్టితో దెబ్బతిన్న వ్యవసాయ పొలాలు చెలకలను, ఇండ్లను అట్లాగే రోడ్లను ఆర్భాటంగా కేంద్ర రాష్ట్ర పరిశీలన బృందాలు ఆనాడే అంచనాలు వేసినా నేటికీ పనులు మొదలు పెట్టకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. సంవత్సరం కాలం ముగించుకొని మరో రెండు నెలలలో వర్షాకాలం ప్రారంభం కానున్న సందర్భంగా పనులను ప్రారంభించకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వాలు మొద్దు నిద్ర వీడి పనులను ప్రారంభించాలన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి వెంటనే పనులు కొనసాగే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. లేనియెడల ఆయా గ్రామాల ప్రజలతో ప్రభుత్వ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వీరయ్య హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్, మండల ఆర్గనైజర్ బాణాల రాజన్న, కొండ ఉప్పలయ్య, నాయకులు నందిపాటి వెంకన్న, ఎర్ర వెంకన్నస్థానికులు తదితరులు ఉన్నారు.

'రాష్ట్ర ప్రభుత్వానికి సర్వేయర్ల ధన్యవాదాలు'

నవతెలంగాణ-ములుగు



లైసెన్సుడు సర్వేయర్స్‌కు ఉపాధి కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ లైసెన్సుడ్ సర్వేయర్స్ తరపున జిల్లా అధ్యక్షులు గోరంట్ల శ్రీనివాస్ శనివారం ధన్యవాదాలు తెలిపారు. ములుగు జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ లైసెన్స్ సర్వేయర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గోరంట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం ములుగు కేంద్రంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గోరంట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఓఆర్ భూభారతి నూతన చట్టంలో రిజిస్ట్రేషన్‌కు ముందు మ్యాప్ తప్పనిసరి చేసి, భూభారతి చట్టంలో లైసెన్సుడ్ సర్వేయర్స్‌కి శాశ్వత ఉపాధి కల్పించిన ముఖ్యమంత్రికి, రెవెన్యూ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్‌రెడ్డికి, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్కకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం సతీష్, కుమ్మరి వెంకటయ్య, గోగు సాగర్ పాల్గొన్నారు.



అణగారిన వర్గాల హక్కులకై

పోరాడిన నాయకుడు జగ్జీవన్ రామ్

మున్సిపల్ కమిషనర్ బిర్రు శ్రీనివాస్

నవతెలంగాణ-భూపాలపల్లి

అణగారిన వర్గాల హక్కులకై పోరాడిన మహనీయుడు డాక్టర్ బాబు జగజీవన్‌రామ్ అని మున్సిపల్ కమిషనర్ బిర్రు శ్రీనివాస్ అన్నారు. శనివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బిర్రు శ్రీనివాస్, ఇతర అధికారులు సిబ్బందితో మున్సిపల్ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ దేశానికి జగ్జీవన్‌రామ్ అందించిన సేవలు చిరస్మరణీయమని కొని యాడారు. దళితులు అణిచివేతకు గురైన వర్గాల వారికి అండగా ఉంటూ వారి హక్కుల కోసం పోరాడిన గొప్ప నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. స్వతంత్ర సమరయోధుడిగా, రాజకీయ నాయ కుడిగా, ఉప ప్రధానిగా ఆయన దేశానికి చేసిన సేవలు చిరస్మ రణీయమని, ఆ మహనీయుడు అనుసరించిన మార్గం అందరికీ ఆదర్శనీయమని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



మొదలైన 100ఫీట్ల రోడ్డు నిర్మాణ పనులు

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలో వంద ఫీట్ల రోడ్డు నిర్మాణం కోసం 18కోట్ల రూపాయలు మంజూరు కాగా ఆ పనులను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు గతంలో ప్రారంభించారు. శనివారం నుండి 100 ఫీట్ల రోడ్డు సమీపంలో ఉన్న చెట్లను నరికి వేస్తున్నారు. ముందుగా 100 ఫీట్లకు అడ్డంగా ఉన్న చెట్లు, రేకుల షెడ్లను తొలగిస్తున్నారు. సాయిబాబా టెంపుల్ నుండి ఈ పనులను ప్రారంభిస్తున్నారు.ప్రధాన రోడ్డుపై ఉన్న వివిధ షాపుల షటర్లు కూల్చి వేసేందుకు గ్రామపంచాయతీ నుండి వారం రోజుల క్రితం నోటీసులు జారీ చేశారు.

మత్స్యశాఖ డీఎఫ్ఓను కలిసిన మత్స్యశాఖ సొసైటీ నాయకులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

భూపాలపల్లి జిల్లాకు మత్స్యశాఖ డీఎఫ్‌గా వై.విజయ్‌కుమార్ నూతనంగా బా ధ్యతలు చేపట్టిన నేప థ్యంలో శనివారం తాడిచెర్ల గ్రా మానికి చెందిన ముది రాజ్ సంఘం, మత్స్య శాఖ సొసైటీ నాయ కులు



ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాడిచెర్ల సొసైటీ చైర్మన్ బోనగిరి ఓదెలు, ఉపాధ్యక్షులు దేవర రమేష్, ప్రధాన కార్యదర్శి చొప్పరి రాజేందర్, ముదిరాజ్ సంఘం నాయకులు ఆకుల పర్వతాలు,ఆకుల నర్సింగం,గోస్కుల లక్ష్మయ్య ఆకుల స్వామి పాల్గొన్నారు.

మహనీయుల ఆశయాలను కొనసాగిద్దాం

జిల్లా గ్రంథాల సంస్థల

చైర్మన్ బానోత్ రవిచందర్

బాబు జగ్జీవన్‌రామ్ 118వ జయంతి

నవతెలంగాణ-ములుగు

భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రాం బడుగు బలహీన దళిత వర్గాల ఆశాజ్యోతి అని, మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరు అను సరించాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్ అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి మహోత్సవాలు కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) సంపత్‌రావు అధ్యక్షతన శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రవిచందర్ మాట్లాడుతూ చిన్నతనం నుండే పలు వర్గాల అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేస్తూ ఉన్నత విద్యను అభ్యసించి దేశానికి స్వాతంత్రం రాకముందే భారత ఉప ప్రధానిగా పని చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు.అదనపు కలెక్టర్ సంపత్‌రావు మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రావ్ చిన్నతనం నుండే వెనుకబడిన ప్రాంతాల్లో పర్యటిస్తూ వివిధ వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిన మహనీ యుడని, మొదటి తరుణంలోనే దేశానికి ఉప ప్రధానిగా పనిచేశారని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధి కారులు ఎస్సీ కార్పొరేషన్ తుల రవి, ఎస్సీ డెవలప్మెంట్ లక్ష్మణ్ నాయక్, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, ఎంపీడీవో రామకృష్ణ పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్య కళాశాలలో...

ప్రభుత్వ వైద్య కళాశాల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్లాల్ ఆధ్వర్యంలో శనివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ లకుపతి, ప్రభుత్వ



జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ జగదీష్ గారు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల అలంకరించి వారికి నివాళులు అర్పించారు. కళాశాల కార్యాలయ సిబ్బంది, కళాశాల వైద్య విద్యార్థులు కూడా జగ్జీవన్ రామ్ కు నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో తిరుపతయ్య హెల్త్ ఎడ్యుకేటర్, ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో..

జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ములుగు డిఎస్పి రవీందర్ ఆధ్వర్యంలో శనివారం భారతదేశ స్వాతంత్ర సమరయోధులు, స్వతంత్ర భారతదేశ మొదటి ప్రభుత్వంలో కార్మిక శాఖ మాత్యులుగా బాధ్యతలు నిర్వర్తించిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిపిఓ సూపరింటెండెంట్ శ్రీనివాస్, డిసిఆర్బి ఎస్ఐ జగదీష్, ఉమెన్ ఆర్ఎస్ఐ నిర్మల పాల్గొన్నారు.

మంగపేట : భారత స్వాతంత్ర్య సమరయోధుడు రాజకీయ దిగ్గజం మాజీ ప్రధాని డాక్టర్ జగ్జీవన్‌రావు భావితరాలకు ఆదర్శప్రాయుడని యూత్ కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు మురుకుట్ల నరేందర్ అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాబు జగ్జీవన్‌రావు 118వ జయంతి వేడుకలను యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ జగ్జీవన్ రావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు కురుసం రమేష్ భానుచందర్ ఆదినారాయణ మూగల చంటి ఎడ్ల నరేష్ బిల్లాటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

గోవిందరావుపేట : డాక్టర్ బాబు జగ్జీవన్ రాం 118వ జయంతిని పురస్కరించుకొని పసర గ్రామ,163 నేషనల్ హైవేపై ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి, ఎంఎస్ఎఫ్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఎంఎస్‌పి మండల అధ్యక్షులు పసుల భద్ర అధ్యక్షతన శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఎస్ పార్టీ జాతీయ నాయకులు చత్తీస్గడ్ రాష్ట్ర ఇంచార్జి ఇరుగుపైడి, ఎం.ఎస్.పి పార్టీ జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యాంబాబు ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పేరాల బలరాం ముఖ్యఅతిథిలుగా హాజరై కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు పంగ శీను, ఎమ్మెస్ఎఫ్ జిల్లా నాయకులు గడ్డం ప్రవీణ్, తిక్క దుర్గారావు, చుంచు యాకూబ్, మునిగెల సాంబయ్య, పసుల సమ్మయ్య, వేములూరి అనిల్, ఇనుముల శేఖర్, కోయిల బన్నీ, కొయ్యడ ఖన్నా తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయి : బాబు జగ్జీవన్ రాం చేసిన అవిశ్రాంత పోరాటం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమనితహసిల్దార్ జే సురేష్ బాబు అన్నారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదట ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్ ఐ దేగల సాంబయ్య, ఏ ఆర్ ఐ పోరిక సునీల్ కుమార్, సిబ్బంది శ్రీనివాస్, వినోద్, నాగరాజు, రాము, ప్రవీణ్, భవాని, రాజు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పెద్ది విమర్శలు సబబు కాదు

కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల

వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-ములుగు

రాష్ట్ర ప్రభుత్వానికి కాంట్రాక్టర్లు 12శాతం పర్సెం టేజీలు ఇస్తేనే బిల్లులు చెల్లిస్తున్నారని నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి వ్యాఖ్యానించడం సబబు కాదని కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. నిత్యం ప్రజల మధ్యలో ఉండి, ప్రజా సంక్షేమం కోసం పని చేస్తున్న మంత్రి సీతక్కపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. జిల్లాలో సన్నధాన్యం పండించిన ప్రతి రైతుకు మంత్రి సీతక్క కృషితో బోనస్ డబ్బులు పూర్తిగా చెల్లించారని అన్నారు. రాష్ట్ర



ప్రభుత్వం పేదోడి కడుపు నింపేందుకు సన్నబియ్యాన్ని రేషన్ దుకాణాల ద్వారా పంపిణి చేస్తుంటే ఓర్వలేకనే ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విమర్శించారు. ప్రజా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ప్రజలు ప్రభుత్వానికి మద్దతు ఇస్తుంటే, ప్రతిపక్షాలు మాత్రం ప్రభుత్వంపై నిందలు వేస్తున్నాయని తీవ్రంగా విమర్శించారు.

రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

నవతెలంగాణ-కాళేశ్వరం

రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల అధ్యక్షులు అక్బర్‌ఖాన్ అన్నారు. మండలంలోని కాళేశ్వరం గ్రామంలో జైబాపు, జైభీమ్, జై సంవిధాన్ నినాదంతో పాదయాత్ర నిర్వహించారు. గ్రామ శాఖ అధ్యక్షులు మంగాయ్ సడవాలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాదయాత్రలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో



మాజీ ఎంపీపీ రాణిబాయి, మాజీ ఎంపీటీసీ మమతా, అశోక్, కోట రాజబాబు, లేతకారి రాజబాబు, షకీల్, జానీ, సారయ్య, అరుణ్, నగేష్, రవి, ఇమాన్, మహిళా అధ్యక్షులు సత్తమ్మ, తదితరులు ఉన్నారు.



జగ్జీవన్‌రాం,అంబేద్కర్

విగ్రహాల ఏర్పాటు కోసం భూమి పూజ

నవతెలంగాణ-మంగపేట

మండల కేంద్రంలోని నూతన బస్టాండ్ ఎదురుగా గల కొమురం భీమ్ విగ్రహం పక్కన బాబు జగ్జీవన్‌రావు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటు కోసం శనివారం ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగ్గిళ్ళ సురేష్ నాయకులు పరికి శ్రీను, ఈసంపెల్లి సురేంద్ర ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమానికి మన్యసీమ పరిరక్షణ సమితి డోలుదెబ్బ వ్యవస్థాపకుడు గొప్ప వీరయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు టీవీ హిదాయతుల్లా చాదా మల్లయ్య చల్లగురుగుల తిరుపతి ఎన్ఎస్ ప్రసాద్ ఎల్పి ముత్యాలు సిద్దంశెట్టి వైకుంఠం గుడివాడ శ్రీహరి పాల్గొన్నారు.

లైయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నగరంపల్లిలో కంటి శిబిరం

నవ తెలంగాణ-గణపురం



మండలంలోని నగరం పల్లె గ్రామంలో శనివారం లైయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం ఏర్పాటు చేశారు. కంటి శిబిరానికి నగరం పల్లె గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కంటి పరీక్షలు చేపించుకున్నారు. కంటి పరీక్షలు చేపించుకున్న వారిలో 30 మంది వరకు కంటిలో పొరలు శుక్లముల వచ్చినట్టుగా లైయన్స్ క్లబ్ గుంటోజు వెంకన్న (ఆప్తాలమిక్)గుర్తించి వారికి హైదరాబాదులోని పుష్పగిరి కంటి దావకానందు ఉచితంగా కంటి ఆపరేషన్లు చేపిస్తానన్నారు. శిబిరంలో ఆర్ఎంపీ డాక్టర్స్ గణపురం మండలం యూనియన్ ప్రెసిడెంట్ నడిగోట్టు రాములు స్థానిక ఆర్ఎంపీ మిత్రులు శ్రీనివాస్ కృష్ణమూర్తి పాల్గొని కంటి శిబిరాన్ని విజయవంతం చేశారు.



గ్రామ స్వరాజ్యం స్థాపిస్తాం

జయరాంరెడ్డి

నవతెలంగాణ-మంగపేట

గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని స్థాపిస్తామని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మైల జయరాంరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కత్తిగూడెం గ్రామంలో నాలుగు నూతన సిసి రోడ్డు నిర్మాణ పనులను జయరాంరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంత్రి సీతక్క చొరవతో మండలంలో రోడ్ల అభివృద్ధికి రూ.3కోట్ల 60లక్షల నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. ఆ నిధుల నుంచి 22లక్షలతో కత్తిగూడెంలో నాలుగు నూతన సీసీ రోడ్లను నిర్మిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య వర్కింగ్ కమిటీ మండల శాక అధ్యక్షుడు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, నాయకులు వెంకటేశ్వర్లు, సున్నం ఆనందం తదితరులు పాల్గొన్నారు.

జై బాపు జై భీమ్ జై సంవిదాన్ అభియాన్

నవతెలంగాణ-మల్హార్‌రావు

రాజ్యాంగ పరిరక్షణ కోసం జాతీయ కాంగ్రెస్ పార్టీ పాదయాత్ర ప్రారంభించినట్లుగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితెల రాజయ్య తెలిపారు. మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలో జెండా ఊపి జై బాపు జై భీమ్ జై సంవిదాన్ అభియాన్ కార్యక్రమం నిర్వహించినట్లుగా తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యదితిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అయిత రాజిరెడ్డి,రాష్ట్ర మత్స్యశాఖ కార్యదర్శి జంగిడి శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు జంగిడి సమ్మయ్య, మండల మహిళ అధ్యక్షురాలు కొండ రాజమ్మ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

టీఎస్‌జేయూ జిల్లా ఉపాధ్యక్షుడిగా మొహమ్మద్‌వలీ

నవతెలంగాణ-మహదేవపూర్

తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్(ఎన్.యూ.జే.ఐ) జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షులుగా మహదేవ్పూర్ మండలంలోని కాలేశ్వరం గ్రామానికి చెందిన మొహమ్మద్‌వలిని నియమించినట్లు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పావుశెట్టి శ్రీనివాస్ శనివారం ప్రకటించారు. జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా దొమ్మటి రవీందర్ సమక్షంలో వలికి నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నూతంగా నియమితులైన మొహమ్మద్‌వలీ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు నారగొని పురుషోత్తం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్‌కుమార్, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి, హక్కుల సాధనకు అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గట్టు రవీందర్, జగన్, మారపెల్లి చంద్రమౌళి పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా జంగాలపల్లి క్రాస్ రోడ్‌కు చెందిన ఎమ్డీ. నస్రత్‌కి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న టీమ్ ములుగు జిల్లా ఇంఛార్జీ అచ్చునూరి కిషన్ అధ్వర్యంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న'చే ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు'ను మంజూరు చేసి, మల్లన్న చేతుల మీదుగా నస్రత్ కూమారుడు ఎమ్డీ హైమద్ పాషా'కి తన కార్యాలయంలో అందజేశారు. బాధితులు ఎవరు ఉన్న ముఖ్యమంత్రి సహాయనిధి'ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సూచించారని కిషన్ తెలిపారు.

ఎమ్మెల్యే చిత్రపటానికి మత్స్యకారుల పాలభిషేకం

ఈనెల 16న గణప సముద్రంలో చేపలు పట్టేందుకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే

హర్షం వ్యక్తం చేసిన సరస్సు పరిధిలోని మత్స్యకారులు

నవతెలంగాణ-గణపురం



గణప సముద్రం సరస్సులో ఈనెల 16 నుండి చేపలు పట్టేందుకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హామీ ఇవ్వడం పట్ల శనివారం మండల కేంద్రంలో సరస్సు పరిధిలోని మత్స్యకారులు ఎమ్మెల్యే చిత్రపటానికి పాలభిషేకం చేశారు. గతంలో కాంట్రాక్టర్ సంవత్సరంలో ఒకేసారి చేపలు పట్టాలని నిర్ణయించడంతో ఈ విషయమై సరస్సు పరిధిలోని మత్స్యకారులు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ను కలిసి పరిస్థితి వివరించగా ఎమ్మెల్యే గండ్ర స్పందించి గతవారం అసెంబ్లీలో చేపలు సీడ్ విషయమై మాట్లాడారు. ప్రస్తుత వేసవిలో ఈనెల 16 నుండి చేపలు పట్టేందుకు ఎమ్మెల్యే మత్స్యకారులకు హామీ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో పెండ్యాల శీను,పెండ్యాల సాంబయ్య, పల్లెబోయిన రవి,ములకల భాస్కర్,పోలవోని రమేష్,పరిశబోయిన రాజయ్య,గబ్బెట రాజయ్య,అల్లం స్వామి,అల్లం రవి,బోళ్ళ సదానందం, శ్రీకాంత్,దాసరి రోహిత్,కందుల రాకేష్,నిమ్మలవేణి లచ్చులు,సాధు కిరణ్,గరిక బద్రి,భూమ కుమార్,మాల రవి,నీరటి రమేష్,మల్లె బోయిన ప్రశాంత్,రజినీకాంత్ నరేడ్ల బిక్షపతి,యాట ఐలయ్య,అచ్చునూరి సారంగపాణి,యాట నరసయ్య,పాండవుల మొగిలిలి తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలి

ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూరు




మన రాజ్యాంగాన్ని మనం రక్షించుకోవాలని దానికై పోరాటం చేయాల్సిన పరిస్థితి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొని వచ్చిందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.శనివారం ఆత్మకూరు మండలం పెంచికలపేట గ్రామంలో ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో పరకాల నియోజకవర్గ కోఆర్డినేటర్, టీపీ సిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూచన రవళి పాటు , పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ముందుగా పెంచికల పేట గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి రాజ్యాంగాన్ని అవమాన పరుస్తూ, రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ అప్రజాస్వామ్య పాలనను కొనసాగిస్తుందన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలని, కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వానికి నిరంక్ష పాలనను చరమగీతం పాడాలని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను భారత రాజ్యాంగం పై బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ ఏఎంసి చైర్మెన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మార్క సుమలత రజనీకర్ ,మాజీ జెడ్పిటిసి కక్కెర్ల రాధిక రాజు, మాజీ సొసైటీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ , మండల అధికార ప్రతినిధి ఎంఎ గఫూర్, మాజీ ఎంపిటిసి అర్షం వరుణ్ గాంధీ, పరికిరాల వాసు, వర్కింగ్ ప్రెసిడెంట్ బరుపట్ల కిరీటి, రాష్ట్ర నాయకులు రేవూరి రణధీర్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ ఉడుత మహేందర్, నాయకులు, అంబాటి రాజస్వామి ఎంకతాల రవీందర్ , జయపాల్ రెడ్డి, అలువాల రవి, ఇగితే లింగన్న, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నూతన విద్యుత్ నియంత్రిక ప్రారంభం

భూపాలపల్లి ఆపరేషన్ ఎస్సీ బానోతు మల్చూర్ నాయక్

నవతెలంగాణ-ములుగు



నూతన విద్యుత్ నియంత్రికను ఎన్పీడీసీఎల్ భూపాలపల్లి ఆపరేషన్ ఎస్సీ బానోతు మల్చూర్ నాయక్, ఎన్పీడీసీఎల్ ములుగు డివిజనల్ ఇంజనీర్ పుల్సం నాగేశ్వరరావు తో కలిసి శుక్రవారం ములుగులో ప్రారంభించారు.విద్యుత్తు ఉన్నతాధికారుల ఆదేశానుసారం ములుగు పట్టణంలో విద్యుత్తు శాఖ వేసవి ప్రణాళికలో భాగంగా లో ఓల్టేజ్ సమస్యను ఎదుర్కోవడానికి తగిన ప్రణాళికతో ముందుకెళ్తున్నట్టు ఎన్పీడీసీఎల్ ఎస్సీ ఆపరేషన్ బానోతు మల్చూర్ నాయక్ శనివారం పేర్కొన్నారు. ఓవర్ లోడు తో ఉన్న విద్యుత్తు నియంత్రికలను గుర్తించి వాటికి అదనంగా అధిక కెపాసిటీ ఉన్న ట్రాన్స్ఫార్మర్ లను అమర్చుతున్నట్టు పేర్కొన్నారు. ములుగు పట్టణం ప్రతి రోజు అభివద్ధి చెందుతున్నందున సగటు వినియోగదారులకు నిరంత విద్యుత్ సరఫరాయే లక్ష్యంగా ఈ రోజు ములుగు పట్టణంలో లో 63 కెవికె ట్రాన్స్ఫార్మర్ బిగించామని తెలిపారు. వినియోగదారులు ఈ కార్యక్రమం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు ఏడిఈ వేణుగోపాల్, ఏఈ బానోతు రవి , లైన్ ఇన్స్పెక్టర్ జహూరుద్దీన్,లైన్ మ్యాన్ రవి, ఏఎల్ఎం రామచందర్ , అశోక్, అయ్యాం పాషా పాల్గొన్నారు.

మే 14న రామప్ప సందర్శించనున్న యునిస్కో వరల్డ్ హెరిటేజ్ బృందం

ఏర్పాట్ల కోసం రామప్పని పరిశీలించిన పర్యాటకశాఖ అభివద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి

నవతెలంగాణ-ములుగు

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన రామప్పను యునెస్కో వరల్డ్ హెరిటేజ్ మే 14 న మిస్వాల్ బృందం సందర్శనకు వస్తున్నందున పర్యాటకశాఖ అభివద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, పర్యాటక అభివద్ధి సంస్థ అధికారులు జిల్లా పర్యాటక శాఖ అధికారి కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ప్రొఫెసర్ పాండురంగారావు, జిల్లా అధికారులతో శనివారం చేపట్టబోయే కార్యక్రమాల గురించి ఏర్పాట్ల కోసం పరిశీలించారు. వచ్చే బృందానికి ఏ ఏ కార్యక్రమాలు చేపట్టాలి, వచ్చిన వారికి ఏ విధంగా మన రామప్ప కాకతీయుల ప్రగతిని వాళ్ళకి ఏ విధంగా చూపించాలి, సరస్సులో బోటింగ్ కాటేసిన విజిట్ చేయడం టెంపుల్లో కల్చరల్ ప్రోగ్రామ్ వీటన్నిటికీ సంబంధించి ఏ విధంగా కార్యక్రమాలు చేపట్టాలని పర్యవేక్షించారు. జిల్లా కలెక్టర్, పర్యాటకశాఖ ఎండి జిల్లా అధికారులకు ఎవరే పనులు చేయాలో వారందరికీ సూచనలు ఇచ్చారు. ఏర్పాట్లపై తర్వాత హైదరాబాదులో స్మిత సబర్వాల్‌తో చర్చించి ఫైనల్ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యాటక అభివద్ధి సంస్థ అధికారులు, పురావస్తు శాఖ అధికారులు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 7న కౌన్సెలింగ్ హాజరు కావాలి

డీఎంహెచ్ఓ ఎ అప్పయ్య

నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ జిల్లాలో ఖాళీగా ఉన్న 13 మిడ్ లెవెల్ హెల్త్ కేర్ ప్రొవైడర్ పోస్టులకు సెలెక్ట్ అయిన వారు ఈ నెల7 సోమవారం తప్పకుండా హాజరు కావాలని హనుమకొండ జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి ఎ. అప్పయ్య తెలిపారు.జాతీయ ఆరోగ్య మిషన్ లో భాగంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ అనుమతితో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి జిల్లాలో ఖాళీగా ఉన్న 13 మిడ్ లెవెల్ హెల్త్ కేర్ ప్రొవైడర్ పోస్టులకు దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. ప్రొవిజినల్ మెరిట్ జాబితా ప్రదర్శించబడింది. అభ్యంతరాలు పరిశీలించిన అనంతరం ఫైనల్ మెరిట్ లిస్ట్ వెబ్సైట్ లో అందుబాటులో ఉంచడం జరిగినది. ఫైనల్ మెరిట్ లిస్ట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం ఎంపికైన అటువంటి అభ్యర్థులకు డిఎం హెచ్ఓ కార్యాలయం నుండి ఫోన్ ద్వారా, టెక్ట్ మెసేజ్ ద్వారా తెలియజేసినట్టు తెలిపారు.

నవతెలంగాణ
8
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
ఆదివారం | ఏప్రిల్ 06, 2025 | www.navatelangana.com

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-నెక్కొండ

మండలంలో ఆస్పత్రి బిల్లుల కోసం మంజూరైన సీఎం సహాయనిధి చెక్కుల చెక్కులను పలువురికి పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డిలు పంపిణీ చేశారు. బట్టు శ్రీనివాస్, లింగాల మహేష్, జాన్‌పాల్‌లకు చెక్కులను అందించారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, కుసుమ చెన్న కేశవులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, చల్ల పాపిరెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గై.లక్ష్మణ్, టీకే తండా గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే కోరం పరామర్శ..



నవతెలంగాణ-బయ్యారం:

మండలంలో అనారోగ్యంతో బాధపడుతున్న బాధిత కుటుంబాలను శుక్రవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పరామర్శించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్‌నగర్ లో మబ్బు పద్మ అనారోగ్యంతో బాధపడుతుండగా స్థానిక నాయకులను తనకి సాయం చేయాలని కోరగా వెంటనే స్పందించి పద్మ ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. అలాగే హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్లో జాయిన్ అవ్వండి ఎంత ఖర్చయినా ఎల్‌వోసీ ఇస్తానని హామీ ఇచ్చారు. ఆంధ్రప్రభ పత్రిక విలేకరి గొడవ శ్రీను తండ్రి గొడుగు వీరయ్య, భూమా వెంకన్నలు ఇటీవలే అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వారి చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య, సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మహిళ జిల్లా ఉపాధ్యక్షురాలు కొండపల్లి లక్ష్మి, మండల నాయకులు పగడాల శ్రీను, చెరుకుపల్లి నరసయ్య, బరిగల ఉపేందర్, నాగరాజు, కాకి శ్రీను, గంద్రాతి భాస్కర్ రెడ్డి, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

వరంగల్

సన్నం బియ్యం భోజనం చేసిన ఎమ్మెల్యే కేఆర్



నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని రావూరులో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు రమేష్ ఇంట్లో శనివారం ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యం అన్నంతో భోజనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా కాంగ్రెస్? ప్రభుత్వం పేద ప్రజలకోసం సంక్షేమ పథకాలు అందిస్తుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు దేవేందర్‌రావు, అనిల్‌రావు, శ్రీనివాస్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం పంపిణీ

- 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్



నవతెలంగాణ-కాశిబుగ్గ

పేదల కడుపు నింపేందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలో మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్ అన్నారు. శనివారం 20, 21వ డివిజన్లలోని పలు రేషన్ దుకాణాలలో 21వ డివిజన్ కార్పొరేటర్ ఎండీ పుర్కాన్ తో కలిసి గుండెటి నరేంద్ర కుమార్ సన్నబియాన్ని లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో రేషన్ డీలర్లు లాదేళ్ల వేణు, కిషోర్, నారాయణ స్థానిక నాయకులు పెండ్యాల కొమురయ్య గంజి సాంబయ్య, జన్ను వేణు, సింగారపు చిరంజీవి, తోట బాలరాజు, కూరాకుల శేఖర్, ఎండీ.యూసఫ్ పాషా, గొర్రె ప్రశాంత్, ఎండీ.పాషా, పెండ్యాల స్వరాజ్, దేవరాజ్, సారంగపాణి, లడ్డు, తదితరులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల అభ్యున్నతికి జగ్జీవన్‌రామ్ కృషి



నవతెలంగాణ-నర్సంపేట

మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరెల్లి బాబు అన్నారు. శనివారం పట్టణంలోని వరంగల్ రోడ్డు కూడలిలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా అణగారిన వర్గాలు హక్కులు అడుక్కుంటే రావని, పోరాడి సాధించుకోవాలని నాడు జగ్జీవన్‌రామ్ అన్నారు. సామాజిక, సమానత్వం కోసం, అస్పృశ్యత నిర్మూలనకై అవిశ్రాంత పోరాటం చేసి స్ఫూర్తినందించారని కొనియాడారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు మైసి శోభన్, పట్టణ అధ్యక్షులు చిలపాక బాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని చింత నెక్కొండ లోని అంబేద్కర్ సెంటర్‌లో శనివారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతిని పురస్కరించుకుని నెక్కొండ గ్రామీణ హితకారిణి సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, చింతనెక్కొండ బ్రాంచ్ చైర్మన్ గటిక మల్లయ్య జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ దబ్బేట యాలాద్రి, చింతనెక్కొండ మాజీ ఎంపీటీసీ కుడికాల శ్రీధర్, నాయకులు బత్తిని దేవేందర్, ఎడెల్లి సుధాకర్, దబ్బెట అశోక్ (డాన్) మియాపురం శ్రీనివాసాచారి, బట్టు అనిల్, గాడిపెల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగించాలి



నవతెలంగాణ-పర్వతగిరి

సామాజిక న్యాయ పోరాట యోధుడు, అణగారిన వర్గాల కోసం నిరంతరం పోరాటం చేసిన బాబు జగ్జీవన్ రామ్ కొనసాగించాలని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఫెలోషిప్ రాష్ట్ర అవార్డు గ్రహీత జంగిలి బాబు అన్నారు. మండల కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సెంటర్‌లో బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో పట్టణ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు జిల్లా శ్రీనివాస్, దళితరత్న అవార్డు గ్రహీత చిన్నపాక శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు జిల్లా ధర్మయ్య, సీనియర్ నాయకులు బొట్ల కనకరాజు, గారె జయరాజ్, వల్లందాస్ లక్ష్మణ్, కందికట్ల సైలాబ్ బాబు, గాదరి వంశీ, రాపాక అనిల్, పసుల యాకయ్య, సుమన్, ఉపేందర్, రాజు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

వెనుకబడిన వర్గాల కోసం పోరాడిన దార్శనీకుడు జగ్జీవన్‌రామ్

నవతెలంగాణ-వరంగల్

బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా పుల్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో పెద్దమ్మగడ్డ సెంటర్‌లోని జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బోడ డిన్న హాజరయ్యారు. సామాజిక సమానత్వం కోసం, వెనుకబడిన వర్గాల కోసం పోరాడిన దార్శనికుడు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఆ మహనీయుడు అనుసరించిన మార్గం అందరికీ ఆదర్శనీయం అని జయంతి సందర్భంగా ఆయనకు పూలమాలతో నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో కిష్ట, వేణు, ప్రదీప్, మనోహర్, దశరదం, జయరాం, ప్రవీణ్, రాజశేఖర్, రాజేష్, రజిన్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు







నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను అంబేద్కర్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో యువజన సంఘం మండల అధ్యక్షులు వల్లందాస్ రవి, తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వేల్పుగొండ ఏలియా, సీనియర్ నాయకులు పోలేపాక నాగరాజు, సోమారపు మదర్, టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పందుల సంజీవ, అంబేద్కర్ యువజన సంఘం టౌన్ అధ్యక్షులు జల్లంపల్లి శ్రీను, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్ము నాగరాజు, సీనియర్ నాయకులు మంద సాయి బాబా, అన్నపాక వెంకన్న, మిట్ట గడుపుల జలంధర్, సీపీఐ(ఎం) పార్టీ నాయకులు జల్లే జయరాజు, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మండల ఉపాధ్యక్షులు గద్దల ఏక స్వామి, బెల్లంపల్లి సుధాకర్, పానుగంచి సుధాకర్, వల్లందా సతీష్ తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం:

మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్‌లో డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 117వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు బాల్యం రవి పాల్గొని ప్రసంగిస్తూ జగ్జీవన్ రామ్ ఎన్నో ఉన్నత పదవులు స్వీకరించి సుప్రీంకోర్టు న్యాయవాదుల నుండి మొదలు భారత ఉప ప్రధానమంత్రి వరకు ఎన్నో సేవలు చేశారని, దళితుల కోసం సంక్షేమ పథకాలు ముందుకు తీసుకువచ్చిన మహనీయుడని, ఆయన స్ఫూర్తిగా ప్రతి ఒక్క దళిత బిడ్డ ఆయన ఆలోచన విధానాలను అనుసరించి ముందుకు నడవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు సోమార్పు రవి, గుండపాక రాంబాబు, పోతురాజు అలెగ్జాండర్, కందిపాటి నాగరాజు, ఏర్పుల ఉదయ్ కుమార్, మట్ట విష్ణు, గుండెపాక సిద్ధార్థ, చంటి, నందిపాటి పవన్, తుడుం పవన్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో

మహబూబాబాద్:

భారతదేశ మొట్టమొదటి మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ చంద్రమౌళి పోలీస్ సిబ్బందితో కలిసి బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎస్బీ ఇన్స్‌పెక్టర్ చంద్రమౌళి మాట్లాడుతూ సామాజిక అసమానతలకు ఎదురు చెబుతూ అణగారిన వర్గాల అభ్యుదయానికి పాటుపడిన సంఘసంస్కర్త అని విద్యా, వ్యవసాయం, రక్షణ, కార్మిక రంగాల్లో కీలకంగా సేవలందించిన గొప్ప వ్యక్తి అని, కుల రహిత సమాజం కోసం సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత అని ఆయన సేవలు మరువలేనివన్నారు. ఈకార్యక్రమంలో ఆర్ఎస్ఐ శేఖర్, ఎఆర్ ఎస్సై సారయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.



పిల్లలకు మంచి భవిష్యత్తును అందించాలి

శ్రీవివేకావర్ధిని హైస్కూల్ కరస్పాండెంట్ యాకాంతంగౌడ్

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

పిల్లలకు మంచి భవిష్యత్తును అందించడానికి వారి శ్రేయస్సును కాపాడడానికి తల్లిదండ్రులు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ అన్నారు. తిమ్మంపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన వివేకవర్ధిని హైస్కూల్ నూతన ప్రాంగణంలో శనివారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సుమారు 1500 మంది తల్లిదండ్రులు హాజరయ్యారు. తల్లిదండ్రులను ఉద్దేశించి యాకాంతం గౌడ్ మాట్లాడుతూ తల్లిదండ్రులుగా పిల్లల పట్ల శ్రద్ధ, ప్రేమ, బాధ్యతతో వ్యవహరించడం చాలా అవసరమన్నారు. పిల్లలకు మంచి విద్యనందించాలని వారికి చదువుల పట్ల ఆసక్తిని కల్పించాలన్నారు. పిల్లలకు మంచి నడవడిక, విలువలను నేర్పించాలన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చిర్ర నరేష్, డైరెక్టర్లు గడ్డమీది నవీన్ కుమార్, ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పాష స్మారక స్థూపావిష్కరణ సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-బయ్యారం:

ఏప్రిల్ 15న కొత్తపేటలో జరుగు ఐఎఫ్‌టీయూ జాతీయ ప్రధానకార్యదర్శి, టైల్స్ వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు అమరుడు ఎస్‌కే. ముక్తార్ పాష స్మారక స్తూపావిష్కరణ సభను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం మండల పరిధిలోని సాంబశివ, మాధురి టైల్స్, ఫ్యాక్టరీలలో కరపత్రాలు ఆవిష్కరించి, జనరల్ బాడీలు నిర్వహించి విస్తృతంగా ప్రచారంనిర్వహించారు. . ఈ కార్యక్రమంలో తెలంగాణ టైల్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపూరి వీరభద్రం, ఐఎఫ్‌టీయూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కె.సారంగపాణి, జిల్లా ప్రధానకార్యదర్శి ఎండీ.రాసోద్దిన్, ఐఎఫ్‌టీయూ ఇల్లెందు ఏరియా కమిటీ కార్యదర్శి నరాటి వెంకటేశ్వర్లు, మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి శివారపు శ్రీధర్, సహాయ కార్యదర్శి మాందంశెట్టి నాగేశ్వర్‌రావు, నాయకులు భూక్యా రాము, టైల్స్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పీఏసీఎస్ చైర్మన్ పరామర్శ



నవతెలంగాణ-వర్ధన్నపేట

అనారోగ్యంతో ఆసుపత్రిలో మృతి చెందిన బాధిత కుటుంబాన్ని వర్ధన్నపేట పీఏసీఎస్ చైర్మన్ గౌడగాని రాజేష్ కన్నా పరామర్శించారు. వర్ధన్నపేట మండలం వెంకట్రావు పల్లి గ్రామానికి చెందిన చిన్నాల యశోద (82) మృతిచెందగా విషయం తెలుసుకున్న వర్ధన్నపేట పీఏసీఎస్ చైర్మన్ రాజేష్ ఖన్నా మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈపరామర్శ లో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబైన రామాలయం



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చింత నెక్కొండ లో ప్రముఖ పురాతన శ్రీ సీతారామచంద్ర ఆలయం శ్రీ రామ నవమి పర్వదినం సందర్భంగా మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించే శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకల్లో భాగంగా ఆలయం అన్ని హంగులతో ముస్తాబైంది. ఈవేడుకలకు ప్రతీ ఏటా మండలంలోని ఆయా గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుంటారు. ఈవేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. శ్రీ సీతారాముల కల్యాణ వేడుకల అనంతరం మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ నిర్వాహకులు, ఆలయ పూజారి రాంబాబు తదితరులు తెలిపారు.

బాధితుడికి హితకారిణి సేవా సంఘం చేయూత



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చింత నెక్కొండ గ్రామానికి చెందిన ఆబోతు ఎల్లయ్య కుమారుడు ఆబోతు శ్రీనివాస్ ప్రమాద వశాత్తూ గాయపడి చికిత్స పొందుతున్నాడు. ఈక్రమంలో శనివారం నెక్కొండ గ్రామీణ హిత కారిణి సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, చింత నెక్కొండ బ్రాంచ్ చైర్మన్ గటిక మల్లయ్య బాధితుడిని పరామర్శించి ఆయనకు మనో ధైర్యం కల్పించారు. అనంతరం ఆర్థిక సాయం అందించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దబ్బేట యాలాద్రి, దబ్బేట అశోక్, బాధితుడు కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

సామాజిక ప్రజాస్వామ్యం దిశగా పయనించాలి

బామ్ సేఫ్ రాష్ట్ర ఇన్‌ఛార్జ్ నల్ల శ్రీధర్



నవతెలంగాణ-గూడూర్

సామాజిక ప్రజాస్వామ్యం దిశగా ప్రయాణించాలని బామ్ సేఫ్ రాష్ట్ర ఇన్‌ఛార్జ్ నల్ల శ్రీధర్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని సరయు డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన బామ్ సేఫ్ ఒకరోజు క్యాడర్ క్యాంపు జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై శ్రీధర్ ప్రజలలో భారత రాజ్యాంగంపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని బామ్ సేఫ్ ఎల్లప్పుడు భారత రాజ్యాంగం రాజ్యాంగ వాదం పట్ల పూర్తి విశ్వాసాన్ని కలిగి ఉంటుందని, అసలైన ప్రజాస్వామ్యం అంటే అర్థం సామాజిక ప్రజాస్వామ్యమని, భావితరాల ప్రజలు పూలే, అంబేద్కర్, ఆశయాల సిద్ధాంతాలతో పయనించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో బామ్ సేఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు కొండ పెద్దన్న. రాష్ట్ర ఉపాధ్యక్షులు భూక్య సురేష్‌నాయక్, బోడ లక్ష్మణ్, భూక్య వీరన్న సోమ్లా, రహీం పాషా హైమద్, చీర భిక్షపతి అయిలబోయిన వీరయ్య, లక్ష్మయ్య, కృష్ణమూర్తి, గోపీనాథ్, వీరన్న వివేకానంద, సత్యనారాయణ, రామచందర్, గోపి, ఎడ్ల రమేష్, కిషన్, ముత్యం వెంకన్న, నూకల సురేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

అయోధ్యపురంలో.. ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-గూడూరు

మండలంలోని అయోధ్య పురం గ్రామంలో క్రీస్తు శేషులు డాక్టర్ భీమగాని లక్ష్మీనారాయణ జ్ఞాపకార్థం వారి కుమారులు, హన్మకొండ బంధన్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 400 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా బంధన్ హాస్పిటల్ డాక్టర్లు మాట్లాడుతూ డాక్టర్ భీమగాని లక్ష్మీనారాయణ గూడూరు మండల ప్రజలకు వైద్య రంగం లో ఎనలేని సేవలు అందించారని, వారి జ్ఞాపకార్థంగా వైద్య శిబిరం నిర్వహించినట్లు సుమారు రూ.50 వేల విలువైన మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో బంధన్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్లు రమేష్, డాక్టర్ లక్ష్మణ్, డాక్టర్ నవీన్, డాక్టర్ గౌతమ్, డాక్టర్ మౌన, డాక్టర్ కీర్తి, ఈవైద్య శిబిరంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు భరత్‌కుమార్‌రెడ్డి, గూడూరు మాజీ సర్పంచ్ రమేష్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మేరెడ్డి సురేందర్, గుండెబోయిన మల్లేష్‌లు పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగించాలి



నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రాం 118 వ జయంతి ఘనంగా నిర్వహించారు. దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రాం 118 వ జయంతి సందర్భంగా మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ కన్వీనర్ జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ అధ్యక్షతన, జరిగిన సమావేశంలో మాదిగల ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, బీసీ సంఘం సీనియర్ నాయకులు మచ్చ రాజు, బాబు జగ్జీవన్ రాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు ఈరెల్లి శ్రీనివాస్, బీసీ సంక్షేమ సంఘం వర్ధన్నపేట నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మామిండ్ల చెన్నయ్య యాదవ్, తెలంగాణ అంబేద్కర్ సంఘం పట్టణ అధ్యక్షుడు నందిపాక భాస్కర్, మాదిగ ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు జనగాం చంద్రమౌళి, అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు బాబు, జంగిలి భాస్కర్, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా.. ఒకరు మృతి



నవతెలంగాణ-కొత్తగూడ

మండలంలోని వెలుబెల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా పడి ఒకరు మృతి చెందగా ముగ్గురికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని చెరువుము ందుతండా శివారు అటవీప్రాంతంలో ఈఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు తెలిపిన ప్రకారం వేలుబెల్లి గ్రామానికి చెందిన ఐత లక్ష్మి (45) వ్యవసాయ పనుల నిమిత్తం తన పొలం దగ్గరికి ట్రాక్టర్‌లో వెళుతుండగా చెరువుముందుతండా శివారు బోడగుట్ట సమీపంలో ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది. ట్రాక్టర్ పైన ఉన్న డ్రైవర్ తప్పించుకోగా ట్రాలీ బోల్తా పడటంతో ముగ్గురు వ్యక్తులు ట్రాక్టర్ పై దుకారు. లక్ష్మి ట్రాక్టర్ ట్రాలీకి చెట్టుకు మధ్యలో ఇరుక్కోవడంతో అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలికి ఒక కుమారుడు ఉన్నాడు.

గుడుంబా రహిత ప్రాంతంగా తొర్రూర్

- ఐదు ద్విచక్ర వాహనాలు, మూడు సెల్లులు స్వాధీనం

- ఏడుగురి అరెస్టు

- ఎక్సైజ్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ప్రవీణ్



నవతెలంగాణ-తొర్రూర్

తొర్రూర్ ప్రాంతాన్ని గుడుంబారహిత ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని ఎక్సైజ్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ప్రవీణ్ అన్నారు. శనివారం తొర్రూర్ ఎక్సైజ్ పరిధిలో రూట్ వాచ్, రైడ్స్ లో భాగంగా 7 కేసులలో 9 మందిని అరెస్ట్ చేసి, 42 లీటర్ల నాటు సారా, 5 ద్విచక్ర వాహనాలు, 3 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. . గుడుంబా ఎవరు తయారుచేసినా, వాటి ముడి సరుకులు ఎవరు అమ్మినా కఠిన చర్యలు తీసుకుంటామని, చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే అట్టివారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు అధికారులకు సహకరించాలని కోరారు. ఈదాడులలో ఎక్సైజ్ ఎస్సైలు ఎం.రవళీరెడ్డి, ఎస్.శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

అద్దంకి దయాకర్ సేవలు గుర్తించడం గర్వకారణం

మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మహేష్

నవతెలంగాణ-తొర్రూర్



అద్దంకి దయాకర్ సేవలు గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెల్సీగా అవకాశం కల్పించడం గర్వకారణమని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు చిట్టి మల్ల మహేష్ పేర్కొన్నారు. మాల మహానాడు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ జన్మదిన వేడుకలు డివిజన్ కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కేక్ కట్ చేసి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మాల మహానాడు జిల్లా యూత్ నాయకులు యనమల రాకేష్, డివిజన్ అధ్యక్షులు గొడిశాల నవీన్, నాయకులు గారలాజర్, నెల్లికుదురు అధ్యక్షులు కారం ప్రశాంత్, నాయకులు చిట్టి మల్ల కిరణ్ ఎనమాల లక్ష్మి, ప్రసన్న కుమార్, చిట్టి మల్ల గోపి, బన్నీ మనో, శివకుమార్, వైద్యాధికారులు పాల్గొన్నారు.

పట్టణ నాయి బ్రాహ్మణ సంఘం నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మహబూబాబాద్

పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం సర్వసభ్యుల సమావేశం శనివారం ఎన్టీఆర్ స్టేడియం నందు తోట కృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నాయి బ్రాహ్మణ సంఘ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కుమ్మరి కుంట్ల నాగన్న, జంపాల దర్గేష్‌లు పాల్గొన్నారు. వీరి ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షకార్యదర్శులుగా జంపాల గోపి, తోట కృష్ణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ ఉపాధ్యక్షులుగా కర్పూరపు ప్రశాంత్, కోశాధికారిగా జంపాల ఉపేందర్, సహాయ కార్యదర్శులుగా చిత్తలూరి శ్రీనివాస్, సుంకరి స్వామి, కార్యవర్గ సభ్యులుగా వీరమల్లు రమేష్, ఆదిమూల నవీన్, దడిగల సురేష్, తోట నవీన్, గడిగల సందీప్, కర్పూరపు సురేష్‌లను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో కులపెద్దలు, సర్వ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్ఎస్ఎస్, బిజెపిల విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

నవతెలంగాణ-బయ్యారం:

ఆర్ఎస్ఎస్, బిజెపి విధానాలకు వ్యతిరేకంగా ఏప్రిల్ 8న అఖిల భారత నిరసన దినంలో భాగంగా సీపీఐ ఎంఎల్- మాస్ లైన్ కేంద్ర కమిటీ ముద్రించిన కరపత్రాలను శుక్రవారం సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి బిల్లకంటి సూర్యం మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్, బిజెపిల ఫాసిస్టు విధానాల్ని వ్యతిరేకిస్తూ కార్మిక, రైతాంగ చట్టాలను రక్షణ కోసం ఏప్రిల్ 8న చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కార్మికులకు రైతులు, ప్రజలకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నాయకులు జక్కుల యాకయ్య, బత్తుల ధనంజయ, గుర్రం పూర్ణ, జల్లి వెంకన్న, ఎస్‌కే.జానీ, గండు గుట్టయ్య, భక్తుల కృష్ణ, ప్రభాకర్‌రెడ్డి, మేకపోతుల శ్రీను, నారాయణరెడ్డి, రాముడు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.